
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



విశాఖపట్నం

జిల్లా వార్తలు

ఆదివారం 9 జూన్ 2024

నేటి నుంచి మోదకొండమ్మ ఉత్సవాలు

(పాడేరు-ఆంధ్రజ్యోతి)

గిరి పుత్రుల ఆరాధ్య దేవత మోదకొండమ్మ ఉత్సవాలు ఆదివారం పాడేరులో ప్రారంభం కానున్నాయి. మోదకొండమ్మను అత్తవారింటి నుంచి పుట్టింటికి తోడ్కొని వచ్చి పుట్టిల్లుగా భావించే శతకంపట్టులో ప్రతిష్ఠిస్తారు. ఈ సందర్భంగా భక్తులు ఘటాలతో ఊరేగింపు నిర్వహిస్తారు. మిగిలిన రెండు రోజులు ప్రత్యేక పూజలు కొనసాగుతాయి.



క్రికెట్ స్టేడియంపైనా వైసీపీ పెద్దల కన్ను?

అందుకోసమే భోగాపురంలో 300 ఎకరాల్లో ప్రపంచస్థాయి స్టేడియం నిర్మిస్తామంటూ ప్రకటనలు



- పీఎం పాలెం స్టేడియం భూమి వెనక్కి తీసుకునే ఆలోచన
- 24 ఎకరాలకు టెండర్...
- ఓడిపోవడంతో బెడిసి కొట్టిన ప్రణాళిక

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పోతిన మల్లయ్యపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం స్థలం కొట్టేయాలని వైసీపీ పెద్దలు ప్లాన్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ స్టేడియానికి సీఎం హోదాలో జగన్మోహన్‌రెడ్డి రెండుసార్లు వచ్చారు. జాతీయ రహదారిని ఆనుకుని... పరిపాలనా రాజధాని ఏర్పాటు చేయాలనుకున్న కోర్ ఏరియా రుషికొండకు సమీపాన ఉండడంతో పూర్వాపరాలపై ఆరా తీశారు. మొత్తం 24 ఎకరాల్లో విస్తరించిన ఉన్న స్టేడియం స్థలం ప్రభుత్వానిదేనని, విశాఖ జిల్లా క్రికెట్ సంఘానికి (వీడీసీఏ) లీజుకు ఇచ్చారని తేలింది. దాంతో వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించి, ఆ విలువైన భూమిని అస్మదీయులకు కట్టబెట్టాలని వ్యూహం రచించారు.

ట్రాఫిక్ ఇబ్బందులనే వంక

పీఎం పాలెం స్టేడియంలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించినప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతోందని, జాతీయ రహదారి పక్కనే ఉండడంతో సమస్యలు వస్తున్నాయని ప్రచారం ప్రారంభించారు. పనిలో పనిగా ప్రస్తుత ఏసీఏ కార్యవర్గంతో ఆధునిక వసతులతో కూడిన భారీ స్టేడియం నిర్మాణానికి భూమి కేటాయించాలనే ప్రతిపాదన తెరపైకి తీసుకువచ్చారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి తరహాలో పెద్ద స్టేడియం నిర్మిస్తామని కార్యవర్గం చెబితే...'ఫ్యూచర్ ఆఫ్ విశాఖ' పేరుతో రాడీసన్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నాటి సీఎం జగన్ మాట్లాడుతూ, ... మిగతా 6వ పేజీలో

కుర్చీలు వదలని వైసీపీ నేతలు

పార్టీ ఓటమి పాలైనా నామినేటెడ్ పదవులకు రాజీనామా చేయని వైనం

- ఈ జాబితాలో ఏపీ మేరీటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, పీసీపీఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్...
- ఇంకా వర్సిటీల డైరెక్టర్లు, దేవస్థానాల ట్రస్ట్ బోర్డు సభ్యులు
- అవే రద్దు అయిపోతాయంటూ వ్యాఖ్యలు



కాయల వెంకటరెడ్డి



కొండా రాజీవ్



సనపల చంద్రమౌళి



చొక్కాకుల వెంకటరావు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ నాయకులకు ఇంకా అధికార దాహం తీరలేదు. సాధారణ ఎన్నికల్లో పార్టీ చిత్తుగా ఓడిపోయినా నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న వారు రాజీనామా చేయలేదు. ప్రభుత్వమే రద్దు చేస్తుందని, తాము ప్రత్యేకంగా రాజీనామా చేయడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులను పెద్దఎత్తున కట్టబెట్టింది. ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వారి దగ్గర నుంచి ఓ మోస్తరు నాయకులంతా పైరవీలు చేసి పదవులు సంపాదించుకున్నారు. కొందరికి మంచి ఆదాయం సమకూరే పదవులే ఇచ్చారు. వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్‌గా ఐదేళ్లలో ముగ్గురికి అవకాశం ఇచ్చారు. మొదట ద్రోణంరాజు శ్రీనివాస్‌కి ఇచ్చారు. ఆ తరువాత తూర్పు నియోజకవర్గ నాయకురాలు అక్కరమాని విజయనిర్మలను కూర్చోబెట్టారు. ఆ తరువాత ఎన్నికలకు మూడు నెలల ముందు సనపల రాజమౌళికి ఆ కుర్చీ అప్పగించారు. వైసీపీ నాయకులు వారి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా లేఅవుట్లకు సంబంధించిన పనులన్నీ వీఎంఆర్‌డీఏ చైర్మన్‌గా పనిచేసిన వారితో చక్కగా చేయించుకున్నారు. కొత్తగా రూపొందించిన వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌ను ఎంపీ విజయసాయిరెడ్డి, ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే రాజు, చిన్న శ్రీను తదితరులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రస్తుత చైర్మన్ సనపల నగరంలో లేరు. అయితే అధికారులు ముందుగానే రాజీనామా లేఖను సిద్ధం చేసి పెట్టుకున్నట్టు సమాచారం. ఆయన రాగానే సంతకం చేయించుకోవాలని చూస్తున్నారు.

కాయల వెంకటరెడ్డికి ఏపీ మేరీటైమ్ బోర్డు చైర్మన్ పదవి ఇచ్చారు. ఒకసారి పదవీ కాలం ముగిసిపోగా మరోసారి పొడిగింపు ఇచ్చారు. వివిధ సంస్థల నుంచి బోర్డు పేరుతో రుణాలు తెచ్చి ప్రభుత్వ ఖాతాలకు మళ్లించడంలో ఆయన కీలక పాత్ర పోషించారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కరోజు కూడా ఆ సంస్థ ప్రగతిని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయలేదు. ఆయన ఇంకా పదవికి రాజీనామా చేయలేదు.

విశాఖపట్నం-కాకినాడ పెట్రో రసాయన పెట్టుబడుల ప్రాంతం (పీసీపీఐఆర్) చైర్‌పర్సన్ పదవి ముందు చొక్కాకుల వెంకటరావు భార్య లక్ష్మికి ఇచ్చారు. ఇటీవల పదవీ కాలం ముగిసిపోగా నేరుగా వెంకటరావునే ఆ సీట్లో కూర్చోబెట్టారు. ఆయన కూడా ఇంకా పదవికి రాజీనామా సమర్పించలేదు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ పదవి తొలుత కొండా రాజీవ్‌గాంధీ సోదరికి ఇచ్చారు. ఆరు నెలల క్రితం పదవీకాలం ముగిసిపోగా నేరుగా ఆయనకే అప్పగించారు. ప్రతిపక్షంపై దుమ్మెత్తిపోయడమే ప్రధాన విధిగా మొదటి నుంచి ఆయన పనిచేసుకుంటూ వస్తున్నారు. ఆ విధంగానే పార్టీ పెద్దల దృష్టిలో పడి...అదే పంథా కొనసాగించారు. ఇంకా పదవి పట్టుకొని వేలాడుతున్నారు.

విశాఖపట్నం పార్టీ సమన్వయకర్తగా ఎంపీ విజయసాయిరెడ్డి ఉన్నప్పుడు పరవాడకు చెందిన గెడ్డం ఉమకు మహిళా కమిషన్ డైరెక్టర్ పదవి ఇచ్చారు. పార్టీకి చేసిన సేవలు ఏమిటంటే... ... మిగతా 6వ పేజీలో

మహిళలకు ఉచిత ప్రయాణం

ఆర్టీసీ ఏర్పాట్లు

విశాఖ రీజియన్‌లో 579 బస్సుల్లో అనుమతి

- సిటీ ఆర్డినరీ, పల్లెవెలుగు, సిటీ ఎక్స్‌ప్రెస్, మెట్రో, జేఎన్ఎన్ యూఆర్ఎం సిటీ సర్వీస్‌లలో అవకాశం



- ప్రస్తుతం రోజుకు 80 వేల మంది ప్రయాణం
- ఈ సంఖ్య లక్షకు చేరుకుంటుందని అంచనా
- అందుకు అనుగుణంగా బస్సుల పెంపునకు అధికారుల సన్నాహాలు

ద్వారకా బస్‌స్టేషన్, జూన్ 8:

మహిళా ప్రయాణికులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన బస్సులు ఏర్పాటు, టికెట్ ఇష్యూ మెషీన్ (టిమ్) సాఫ్ట్‌వేర్ లోడింగ్, మహిళా ప్రయాణికుల డిమాండ్ ఉన్న రూట్ల గుర్తింపు, ఆయా రూట్లలో బస్సులు పెంపు వంటి వాటిపై దృష్టిపెట్టారు. తాము అధికారంలోకి వస్తే బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం ఇస్తామని తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. ఈ మేరకు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఉత్తర్వులు వెలువడవచ్చునని ఆర్టీసీ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

579 బస్సుల్లో అనుమతించేందుకు నిర్ణయం

విశాఖ రీజియన్‌కు సంబంధించి ఐదు రకాలకు చెందిన 579 బస్సుల్లో జీరో చార్జీ టికెట్‌తో మహిళలు ప్రయాణించేందుకు అవకాశం కల్పించాలని అధికారులు నిర్ణయించారు. సిటీ ఆర్డినరీ (285 బస్సులు), పల్లెవెలుగు (3), సిటీ ఎక్స్‌ప్రెస్ (28), మెట్రో (125), జేఎన్ఎన్‌యూఆర్ఎం సిటీ సర్వీసులు (138)లలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

విభజిత విశాఖ జిల్లాలో మధురవాడ, వాల్తేరు, విశాఖపట్నం, మద్దిలపాలెం, వాల్తేరు, గాజువాక, సింహాచలం, స్టీల్ సిటీ డిపోల్లో 721 బస్సులు ప్రయాణికులకు రవాణా సేవలందిస్తున్నాయి. ఇందులో గరుడ, గరుడ ప్లస్, అమరావతి, నైట్ రైడర్, సూపర్ లగ్జరీ, సూపర్ డీలక్స్, ఆల్ట్రా డీలక్స్, మెట్రో ఏసీ సర్వీసులు 142 ఉన్నాయి. వీటిలో మహిళలు జీరో టికెట్‌తో ప్రయాణించే అవకాశం లేదు. మిగిలిన 579 బస్సుల్లో మహిళలు ఉచితంగా ఎక్కడికైనా ప్రయాణించవచ్చునని అధికారులు వెల్లడించారు.

బస్సుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది

ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం వల్ల మహిళా ప్రయాణికులు పెరిగే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా బస్సుల సంఖ్య పెంచుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఈ విషయాన్ని ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి నివేదించారు. విశాఖ రీజియన్ అధికారుల లెక్కల ప్రకారం రీజియన్‌లో ప్రతిరోజూ 1.8 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. గరుడ, గరుడ ప్లస్, అమరావతి, నైట్ రైడర్, సూపర్ లగ్జరీ, సూపర్ డీలక్స్, ఆల్ట్రా డీలక్స్, మెట్రో ఏసీ, వంటి సర్వీస్‌లలో 20 వేల మంది ప్రయాణిస్తున్నారు. సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో, జెఎన్ఎన్‌యూఆర్ఎం సర్వీసుల్లో 1.6 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఇందులో 80 వేల మంది వరకూ మహిళలు ఉంటారని అధికారుల అంచనా. ఐదు రకాల సర్వీస్‌లలో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తే ఆ సంఖ్య లక్షకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా. అందుకు తగ్గట్టుగా బస్సుల సంఖ్యను పెంచుకోవలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

అన్ని రూట్లలోను బస్సులుండాలి

మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ... మిగతా 6వ పేజీలో

ఆధార్ కార్డు తప్పనిసరి

ఆర్టీసీ బస్సుల్లో జీరో టికెట్‌తో ప్రయాణించ దలచిన మహిళలు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలి. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన మహిళలు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అర్హులు. ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు ఇక్కడ ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం లేదు. బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కోరుకునే మహిళలు స్థానిక చిరునామాతో కూడిన ఆధార్ కార్డును జీరో టికెట్ తీసుకునే సమయంలో కండక్టర్‌కు చూపించాల్సి ఉంటుంది.

విద్యా కానుకల పంపిణీపై సందిగ్ధం

- పాఠశాలల పునఃప్రారంభం రోజున లేనట్టే
- ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపు



విశాఖపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా కానుకల పంపిణీపై సందిగ్ధత నెలకొంది. ఈనెల 12న పాఠశాలల పునఃప్రారంభం రోజున విద్యార్థులకు కానుకలు అందించే కార్యక్రమం ప్రస్తుతానికి ... మిగతా 6వ పేజీలో

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,

9985411639

ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరుకు సంప్రదించగలరు.

9985411029

రూట్ క్లియర్

టైకూన్ హోటల్ జంక్షన్‌లో రోడ్డు బ్లాక్స్ తొలగింపు

- గతంలో మాదిరిగా వాహనాల రాకపోకలు

విశాఖపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి):

సిరిపురం వైపు నుంచి వీఐపీ రోడ్డులోకి వచ్చే మార్గాన్ని మూసివేస్తూ టైకూన్ హోటల్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన బ్లాక్స్‌ను నగర ట్రాఫిక్ పోలీసులు శనివారం రాత్రి తొలగించారు. దీంతో అక్కడ గతంలో మాదిరిగానే వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.



టైకూన్ జంక్షన్‌లో తొలగించిన రోడ్డు బ్లాక్స్

టైకూన్ హోటల్ జంక్షన్ వద్ద దాదాపు ఏడాది కిందట పోలీసులు రోడ్డు బ్లాక్ చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు ఆ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. జంక్షన్‌ను మూసివేయడం వల్ల సిరిపురం వైపు నుంచి వచ్చే వాహనాలు వీఐపీ రోడ్డులోకి, వీఐపీ రోడ్డు నుంచి వాహనాలు సంపత్ వినాయగర్ ఆలయం వైపు వెళ్లడానికి వీల్లేకుండాపోయింది. సిరిపురం జంక్షన్ నుంచి వీఐపీ రోడ్డులోకి వెళ్లాలనుకునేవారు ఆశీల్‌మెట్ట వేమన మందిరం వరకూ వెళ్లి అక్కడ యూటర్న్ తీసుకుని రావాల్సి వచ్చేది. అలాగే వీఐపీ రోడ్డు నుంచి సంపత్ వినాయగర్ ఆలయం వైపు వెళ్లాలనుకునేవారు సిరిపురం దత్ ఐలాండ్ జంక్షన్ వద్దకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సిన పరిస్థితి. దీనిపై నగరవాసుల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ పోలీసులు పట్టించుకోలేదు. వైసీపీ నేత ఒకరు ఆ జంక్షన్‌ను మూసివేయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆరు నెలల క్రితం నగర పర్యటనకు వచ్చిన జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, తదితరులు టైకూన్ జంక్షన్‌ను సందర్శించి... రోడ్డు బ్లాక్స్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ పోలీసులు మాత్రం అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వాటి జోలికి వెళ్లలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీలతో కూడిన కూటమి ఘనవిజయం సాధించడంతో గతంలో మాదిరి ఆ జంక్షన్ మీదుగా రాకపోకలు సాగించే వెసులుబాటు కల్పించాలంటూ టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం స్వయంగా రోడ్డు బ్లాక్స్ తొలగించేందుకు యత్నించారు. అయితే ఉన్నతాధికారులకు లేఖ ఇస్తే రెండు రోజుల్లో తామే ... మిగతా 6వ పేజీలో



రోడ్డు బ్లాక్స్‌ను తొలగిస్తున్న పోలీసులు

కొంప ముంచిన బెట్టింగ్

వైసీపీ ఓటమితో రూ.కోట్లు పోగొట్టుకున్న నాయకులు, కార్యకర్తలు



- గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలో భారీగా సాగిన పందాలు
- పందెంలో వాహనాలు, భూములు కోల్పోయిన కొందరు

విశాఖపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి):

వైసీపీ ఓటమితో ఆ పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు రూ.కోట్లు నష్టపోయారు. జగన్ మరోసారి అధికారంలోకి వస్తారంటూ ఉమ్మడి విశాఖ జిల్లాలో పందాలు కాసినవారంతా మునిగిపోయారు. వైసీపీ విజయంపైనా, రాష్ట్రంలో ఆ పార్టీకి వచ్చే అసెంబ్లీ/ఎంపీ సీట్లపైనా, ఇంకా జిల్లాలో వచ్చే సీట్లు, కొన్ని నియోజక వర్గాల్లో అభ్యర్థులు సాధించే మెజారిటీలపైనా ఈ పందాలు సాగాయి. ఒక్కో గ్రామంలో వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కనీసం రూ.పది లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ పందాలు కాశారు. అయితే వైసీపీ ఘోర పరాజయాన్ని చవిచూడడంతో అంతా నష్టపోయారు. నగర పరిధిలోని ఓ ముఖ్య నాయకుడు అనుచరుడు రూ.12 లక్షలు పందెం కాశాడు. తమ నాయకుడు గెలుస్తాడని బెట్టింగ్ వేయగా, ఆయన ఓటమిపాలయ్యారు. అలాగే, పార్టీలతో సంబంధం లేకుండా ఈ ఎన్నికల్లో ఎంతోమంది పందాలు కట్టారు. అయితే కూటమిపై కాసిన వారికి కాసుల వర్షం కురవగా, వైసీపీ వైపు కాసిన ... మిగతా 6వ పేజీలో

ఎర్నిమాంబ ఆలయంలో వంశీకృష్ణ పూజలు


అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న వంశీకృష్ణ

జ్ఞానాపురం, జూన్ 8: దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం జ్ఞానాపురంలోని అచ్చియ్యమ్మపేట గ్రామదేవత ఎర్నిమాంబను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ ఈవో సురేష్‌బాబా అర్చకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి వంశీకృష్ణ పట్టుబట్టలు సమర్పించారు. ఎన్నికల్లో వంశీకృష్ణ గెలిస్తే 108 కొబ్బరి కాయలు కొడతానని స్థానిక జనసేన నాయకులు గవర రమణ మొక్కును వంశీకృష్ణ చేతులమీదుగా తీర్చుకున్నారు. ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 41వార్డు టీడీపీ అధ్యక్షుడు ఐతిమధుబాబు, గవర రమణ, స్థానిక టీడీపీ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

టికెట్ తనిఖీ సిబ్బందికి బాడీ వోర్న్ కెమెరాలు


మాట్లాడుతున్న డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్

విశాఖపట్నం, జూన్ 8: రైళ్లల్లో టికెట్ తనిఖీ ప్రక్రియను మెరుగుపరచడంలో భాగంగా బాడీ వోర్న్ కెమెరాలనురైల్వే శాఖ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం తన కార్యాలయంలో టికెట్ తనిఖీ సిబ్బందికి బాడీ వోర్న్ కెమెరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెట్ తనిఖీ సమయంలో ప్రయాణికులకు పారదర్శకత, జవాబుదారీతనం కల్పించేందుకు ఈ కెమెరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు కెమెరాలలో నిక్షిప్తమైన ఫుటేజీ సాక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కెమెరాల ద్వారా టికెట్ తనిఖీల్లో ఎటువంటి వ్యత్యాసాలకు తావులేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీసీఎం కే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి విజయంపై నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ హర్షం

మహారాణిపేట, జూన్ 8: ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ యూనియన్ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి అత్యధిక స్థానాల్లో గెలుపొంది నూతన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కూడిన నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. తమ సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద నర్సింగ్ స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలన్నారు.

జగదాంబ LASER 4K 70MM A/c 11.00, 2.30, 6.30, 10.00
శారద A/c 11.00, 2.30, 6.30, 10.00
రమాదేవి 4K A/c 2.30, 7.00



ప్రాణం తీసిన జీవీఎంసీ నిర్లక్ష్యం

- రక్షణ లేని కాలువలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి
- రైల్వే రిజర్వేషన్ కేంద్రం సమీపంలో ఘటన


ప్రమాదానికి కారణమైన రక్షణ లేని కాలువ


మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

అల్లిపురం, జూన్ 8: జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. గ్రేటర్ 32వ వార్డు పరిధిలోని రైల్వే రిజర్వేషన్ కేంద్రం సమీపంలో ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద శనివారం మధ్యాహ్నం ఈఘటన చోటు చేసుకుంది. ప్రత్యక్షంగా ఈ ఘటనను చూసిన గణేష్ కార్తీక్ అనే యువకుడుతోపాటుస్థానికులు అందించిన వివరాలివి.. రోడ్డుపై నడుచుకు వెళ్తున్న ఆ గుర్తుతెలియని వ్యక్తి ఆకస్మాత్తుగా తూలి పక్కనే ఉన్న రక్షణ గట్టులేని కాలువలో పడిపోయాడు. వెంటనే విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు మూడునుంచినాలుగు అడుగులు మేరలోతున ఉన్న ఈ కాలువలో స్థానిక యువకుని సహాయంతో ఆ వ్యక్తిని బయటకు తీశారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న ఆ వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి, 108కు సమాచారమిచ్చారు. అంబులెన్స్ వచ్చే సమయానికే ఆ వ్యక్తి మృతి చెందాడు. ఎస్‌ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని కేజీహెచ్‌లోని మార్చురీకి తరలించారు. అప్పటి వరకు చూసిన వ్యక్తి ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో ఈ ఘటనను చూసిన వారు హతాశులయ్యారు. దీనిపై ఇప్పటిరకుఎవరూ స్పందించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు. ఈ ప్రమాదం కేవలం జీవీఎంసీ అధికారులు కాలువపై రక్షణ గట్టు ఏర్పాటు చేయకపోవడంతోనే చోటుచేసుకున్నట్టు స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల కాలువలో పూడికలు తీసిన జీవీఎంసీ సిబ్బంది అక్కడ ఎటువంటి రక్షణ కల్పించకుండా వదిలేసినట్టు చెబుతున్నారు. దీంతో పాటు పూడికలు తీసేందుకు సమాంతరంగా ఉన్న రోడ్డును కూడా తవ్వి వదిలేశారు. సకాలంలో పనులు పూర్తిచేయకుండా వదిలేసి ఇలా ప్రజలు ప్రాణాలు బలిగొనడం తగదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఈ కాలువలో పడి ప్రమాదాలు చోటు చేసుకున్నా, జీవీఎంసీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జోన్-4 అధికారులు స్పందించి మరో ప్రమాదం జరగకుండా కాలువపై రక్షణ ఏర్పాటు చేయాలని, తవ్విన గోతును పూడ్చాలని డిమాండ్ చేస్తున్నారు.

తెలుగు వారి కీర్తి పతాక రామోజీరావు

- సంతాప సభలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ


రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

మహారాణిపేట, జూన్ 8: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావుకు శనివారం నాయకులు ఘన నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన రామోజీరావు మృతి బాధాకరమన్నారు. పత్రికారంగంలో మేరునగధీరుడుగా ఆయన వెలుగొందారని కొనియాడారు. ఎన్నో వేల కుటుంబాలకు ఆయన ఉపాధి కల్పించారన్నారు. ఆయన ఆకస్మిక మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీఅనుబంధ సంస్థల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగదాంబ కూడలి: తెలుగువారి కీర్తి ప్రదాత ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావుఅని సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు అన్నారు. జగదాంబ వద్ద అన్న ఎన్టీఆర్ సేవా సమితి కార్యాలయంలో సంఘాల ప్రతినిధులు వేగిరాధాకృష్ణ, డి. సత్యనారాయణ , కె.శ్రీనివాస్ రామోజీరావు మృతికి సంతాపం ప్రకటించారు. రామోజీరావు పాత్రికేయ రంగంలో కృషి మరువలేనిదని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ కళాపీఠం స్వామి, బి.ఎస్. ప్రకాష్, పులి శ్రీను, దుక్కల మూర్తి, పాలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరని లోటని టీడీపీ 41వవార్డు అధ్యక్షుడు ఐతి మదుబాబు అన్నారు.పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

సీతమ్మధార: అక్షర యోధుడు రామోజీరావు మృతి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ప్రజలపై అత్యంత ప్రభావితమైన ముద్ర వేసిన రామోజీరావు ఎప్పటికీ జనాల మదిలో నిలిచి ఉంటారన్నారు. ఆయన దేశానికే తీరని లోటని అన్నారు. . ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఎన్నో సవాళ్లు, సమస్యలను అధిగమించి విలువలతో జీవితాన్ని కొనసాగించారని ఆయన కొనియాడారు.

ప్రజాస్వామ్య విలువలకు పట్టం గట్టిన వ్యక్తి

డాబాగార్డెన్స్: ప్రజాస్వామ్య విలువలకు పట్టం గట్టిన రామోజీరావు మృతిని మరువలేమని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. రామోజీరావు మృతి నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఐటీఐ ప్రవేశాల దరఖాస్తు గడువు రేపటితో పూర్తి

కంచరపాలెం, జూన్ 8: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2024-2025 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి ప్రవేశాల ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ఈనెల 10వ తేదీతో ముగియనున్నది. పారిశ్రామిక శిక్షణ శాఖ గత నెల 9న నోటిఫికేషన్‌ను విడుదల చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సమీపంలో గల ప్రభుత్వ ఐటీఐకు వెళ్లి తమ ధ్రువపత్రాలను పరిశీలించుకున్న వారికి మాత్రమే త్వరలో జరగనున్న కౌన్సెలింగ్‌నకు అనుమతిస్తామని ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ధ్రువపత్రాల పరిశీలన సోమవారంతో ముగియనున్నది.

ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్లు

కంచరపాలెం, జూన్ 8: పదో తరగతి అనంతరం ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఇక నుంచి జిల్లా కార్యాలయానికి వెళ్లాల్సిన పనిలేదు. ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ కార్యాలయం లాగిన్ ద్వారా రిజిస్ట్రేషన్స్ చేసుకోవడానికి. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన యువత ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా తమ అర్హతలను ఎంప్లాయిమెంట్ సైట్ ద్వారా లాగిన్ అయి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చుని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సీహెచ్.సుబ్బిరెడ్డి పేర్కొన్నారు.

ఉద్యోగ వ్యతిరేకతతోనే వైసీపీ పరాజయం

- జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వామనరావు


మాట్లాడుతున్న వామనరావు

డాబాగార్డెన్స్, జూన్ 8: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయానికి ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులలో నెలకొన్న తీవ్ర వ్యతిరేకతే ప్రధాన కారణమని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వీవీ వామనరావు అన్నారు. డాబాగార్డెన్స్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 14, 67 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఉన్నారన్నారు. వారి కుటుంబ సభ్యులు ముగ్గురు చొప్పున లెక్క వేసినా, 42 లక్షల మంది అవుతారన్నారు. ఉద్యోగులవిషయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందన్నారు. హెచ్‌ఆర్‌ఏ 16 శాతానికి తగ్గించారని, ఐఆర్ కంటే ఫిట్‌మెంట్ కోతతోపాటు ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.20 వేల కోట్ల బకాయిలు ఉండడంతో ప్రభుత్వంపై తీవ్రవ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్‌ను ఓడించడం ద్వారా దేశాన్ని ఆర్థికంగా ప్రజలు కాపాడారని అభిప్రాయపడ్డారు. సంక్షేమ పథకాలను అవసరానికి తగిన రీతిలో ఇవ్వాలని సూచించారు. జీవీఎంసీ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని, మళ్లీ ఉద్యోగులకు 010 ద్వారా కాకుండా మున్సిపల్ చట్టం ప్రకారం జీవీ ఎంసీ నిధుల నుంచే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలోయూనియన్ జనరల్ సెక్రటరీ గమ్మిడి నరసింగరావు పాల్గొన్నారు.

12న ఎన్‌పీఏ ఖాతాల సెటిల్‌మెంట్ దినోత్సవం

మహారాణిపేట, జూన్ 8: బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్‌పీఏ ఖాతాలు సెటిల్ చేయటానికి ఈ నెల 12 వ తేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొంది. ఆరోజు ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద ఎన్‌పీఏ రుణ ఖాతాలను సెటిల్ మెంట్ చేస్తామన్నారు. సరైన కారణాలతో రుణాలను సకాలంలో తిరిగి చెల్లించలేని వారు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దిశ దివ్యాంగ సురక్షతో భద్రత: సీపీ


చిన్నారులతో మాట్లాడుతున్న సీపీ రవిశంకర్, తదితరులు

మహారాణిపేట, జూన్ 8: ఆపదలో ఉన్న దివ్యాంగులను కాపాడటానికి దివ్యాంగ సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని నగర పోలీసు కమిషనర్ ఏ రవిశంకర్ అన్నారు. బీచ్ రోడ్డులోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్‌లో సిటీ పోలీసు ఆధ్వర్యంలో దివ్యాంగులకు దిశా దివ్యాంగ సురక్షపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీ , ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి విచ్చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, దేశ వాప్తంగా ఉన్న మూడు కోట్లమంది దివ్యాంగులకు దివ్యాంగ సురక్షతో ద్వారా మేలు చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా హర్ష సాయి మాట్లాడుతూ దిశా దివ్యాంగ సురక్షకు తనను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారన్నారు.

వైసీపీ కార్యాలయ సిబ్బందికి నెల జీతం చెల్లింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విశాఖపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ఎండాడలోని వైసీపీ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి రెండు నెలలుగా జీతాలు లేవంటూ 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురితమైన కథనానికి ఆ పార్టీ నాయకులు స్పందించారు. ఈ మేరకు గాజువాక నుంచి దామా సుబ్బారావు రూ.70 వేల నగదు పంపారు. ఒక నెల జీతంగా దీనిని తీసుకోవాలని, మిగిలిన మొత్తాన్ని తర్వాత చెలిస్తామన్నారు. వైసీపీ కార్యాలయ మేనేజర్‌కు మాత్రం మూడు నెలలుగా జీతం లేదు. ఈ మొత్తం అమరావతి నుంచి రావాల్సి ఉంది. పత్రికలో వస్తే తప్ప సమస్యను పట్టించుకోరా? అని ఆ పార్టీ నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. జిల్లాకు బాధ్యత వహిస్తున్న నాయకులకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదని, 'ఆంధ్రజ్యోతి'లో వార్త వచ్చిన వెంటనే స్పందించారని పలువురు కార్యకర్తలు తెలిపారు.

12న జిల్లా స్థాయి హాకీ జట్టు ఎంపికలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూన్ 8: సీనియర్ పురుషుల హాకీ జిల్లాస్థాయి జట్టు ఎంపికలు ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్టు జిల్లా హాకీ సంఘం కార్యదర్శి కేవీ ఆంజనేయరావు తెలిపారు. సాలిగ్రామపురం హాకీ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3.00 గంటలకు నుంచి జరిగే ఈ ఎంపికలలో పాల్గొనేవారు జనవరి ఒకటి 1995న లేదా ఆ తర్వాత పుట్టినవారై ఉండాలని స్పష్టం చేశారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆ రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు వయస్సు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుంచి ధర్మవరంలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్:98851 99535లో సంప్రదించాలన్నారు.

టీడీపీ విజయోత్సవ ర్యాలీలో వివాదం

- వైసీపీ కార్యకర్త ఫిర్యాదుపై ముగ్గురికి 41 నోటీసు

సీతంపేట, జూన్ 8: కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు గెలుపును పురస్కరించుకుని అక్కయ్యపాలెం లలితానగర్ తొండాం వినాయకుని ఆలయం సమీపంలో శుక్రవారం రాత్రి టీడీపీ నాయకుడు ముక్కా కిషోర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చుతూ పలు సంస్కృతిక కార్యక్రమాలతో ముందు కు సాగుతుండగా వీధిలోని వైసీపీ కార్యకర్త సునీల్‌కుమార్, అతని భార్య ముత్తి సంధ్య తమ ఇంటి వద్ద కొంతమంది గేట్లను, కారుపై కాళ్లతో తన్నినట్టు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ విజయ్‌కుమార్ సిబ్బందితో వెళ్లి ముక్కా హరిసాయి కృష్ణ, ముక్కా జానకీ అప్పలసన్యాసినాయుడు, దిండి పవన్‌లను అదుపులో తీసుకున్నారు. వెంటనే కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు అదుపులో తీసుకున్నవారు తామేమీ దాడి చేయలేదని, సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా డ్రామా కంపెనీకి చెందిన కళాకారులు అట్టలతో చేసిన కత్తులతో వెళ్తున్నారని వేడుకున్నారు. అయినా, పోలీసులు ఆ ముగ్గురినీ శుక్రవారం రాత్రంతా స్టేషన్‌లో ఉంచారు. దీంతో శనివారం ఉదయం టీడీపీ నాయకులు గండి బాబ్జీ,ఎండీ నజీర్ నాయకులు, కార్యకర్తలు స్టేషన్‌కి వెళ్లి సీఐ విజయ్‌కుమార్‌ను ప్రశ్నించారు. దీంతో అదుపులో తీసుకున్న ముగ్గురికీ 41 నోటీసు ఇచ్చి పంపివేశారు.ఈ ఘటనపై పోలీసులు అదుపులో తీసుకున్నవారు మాట్లాడుతూ తమనుఅన్యాయంగా స్టేషన్ తీసుకు వచ్చి తొలుత పెద్దపెద్ద సెక్షన్‌లతో కేసు నమోదు చేశారని, అయితే, పార్టీ నాయకులువచ్చిప్రశ్నించడంతో విడిచిపెట్టారనిఆవేదన వ్యక్తం చేశారు.

గండిబాబ్జీ చొరవతో విడిచిపెట్టిన పోలీసులు

లలితానగర్‌లో శుక్రవారం రాత్రి ఊరేగింపు సమయంలో తలెత్తిన గొడవలో టీడీపీ 26వ వార్డు నాయకుడు ముక్కా కిషోర్, మరికొందరిపై పోలీసులు అతిగా వ్యవహరించడంపై సీపీ రవిశంకర్ అయ్యనార్‌కు గండి బాబ్జీ ఫిర్యాదుచేశారు. శనివారం ఉదయం సీపీని బాబ్జీ స్వయంగా కలిసి నాలుగోపట్టణ పోలీసుల తీరును తప్పుబట్టారు. బెయిల్‌బుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినా స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినట్టు వివరించారు. ఈ నేపథ్యంలో సీపీ జోక్యంచేసుకుని ఆదేశంతో అరెస్టుచేసిన వారికి బెయిల్ ఇచ్చి విడుదలచేశారు.

క్రికెట్ స్టేడియంపైనా వైసీపీ పెద్దల కన్ను?

... 5వ పేజీ తరువాయి

ప్రపంచస్థాయి స్టేడియం 300 ఎకరాల్లో నిర్మిస్తామని ప్రకటించారు. దీనికి భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపాన స్థలం ఎంపిక చేసినట్టుగా ప్రచారం చేశారు. వారు అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే భోగాపురం సమీపాన కొత్త స్టేడియం నిర్మించి, పీఎం పాలెం స్టేడియం భూమిని వెనక్కి తీసుకోవాలనేది ఆలోచనగా తెలిసింది.

కొన్నాళ్ల క్రితమే లీజు కాలం పొడిగింపు

పీఎం పాలెం క్రికెట్ స్టేడియం గురించి కార్యవర్గంలో పనిచేసిన వారిని సంప్రతించగా అది ప్రభుత్వ భూమేనని, తొలుత 30 ఏళ్ల లీజుకు వీడీసీఏకు ఇచ్చారని, ఆ గడువు ముగిసిపోవడంతో మళ్లీ దానిని ఇంకో 30 ఏళ్లకు పొడిగించారని తెలిపారు. భోగాపురం సమీపాన కొత్త స్టేడియం నిర్మిస్తే...ఇక ఇక్కడ స్టేడియం ఎందుకనే వంకతో లీజును రద్దు చేసి భూమిని వెనక్కి తీసుకునే అవకాశం లేకపోలేదని అనుమానం వ్యక్తంచేశారు. క్రికెట్ అభిమానులకు అన్యాయం జరగకుండా జనం ఆ పార్టీని ఓడించి మంచి పని చేశారని మరొకరు వ్యాఖ్యానించారు.

కుర్చీలు వదలని వైసీపీ నేతలు

... 5వ పేజీ తరువాయి

స్థానిక నాయకులకే ఆమె తెలియదనేది క్షేత్రస్థాయిలో వినిపించే మాట. ట్విట్టర్ (ఎక్స్) వేదికగా జగన్‌ను పొగడడం, పార్టీ పెద్దలు వచ్చినప్పుడు విమానాశ్రయానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు ఇవ్వడమే ఆమె చేసిన సేవ అని చెబుతున్నారు. ఇంకా రాజీనామా చేయలేదు.

ఇకపోతే కార్పొరేషన్లు, వివిధ విశ్వవిద్యాలయాలలో డైరెక్టర్లుగా, వివిధ దేవస్థానాలకు ట్రస్టు బోర్డు సభ్యులుగా పలువురు పదవులు తీసుకున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇలాంటి పదవులు పొందిన వారి సంఖ్య వంద వరకూ ఉంటుంది. వారంతా వైసీపీ ఓడిపోయిన వెంటనే రాజీనామా చేయాలి. కానీ ఇంకా పదవులు పట్టుకుని వేలాడుతున్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం

... 5వ పేజీ తరువాయి

వీలుగా అన్ని రూట్లలోను బస్సులు ఉండాలని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఇప్పటికే అన్ని రీజియన్‌లకు ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటివరకూ ఆదాయానికి అనుగుణంగా ఆక్యుపెన్సీ అధికంగా ఉన్న రూట్లలో ఎక్కువ బస్సులు,తక్కువగా ఉన్న రూట్లలో తక్కువ బస్సులు నడిపేవారు. కానీ ఇపుడుమహిళా ప్రయాణికుల కేంద్రంగా రూట్లలో డిమాండ్ మేరకు బస్సులు కేటాయిస్తూ షెడ్యూలింగ్ చేయాల్సి అవసరం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

కొంపముంచిన బెట్టింగ్

... 5వ పేజీ తరువాయి

వారికి కన్నీళ్లే మిగిలాయి.

చేతులు మారిన కోట్లాది రూపాయలు

ఉమ్మడి విశాఖ జిల్లాతోపాటు ఉత్తరాంధ్రలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి రూ.కోట్లు బెట్టింగ్ సాగింది. ఈ మూడు జిల్లాల్లో సుమారు వెయ్యి నుంచి రెండు వేల కోట్లు బెట్టింగ్ జరిగి ఉంటుందని చెబుతున్నారు. కొన్నిచోట్ల వాహనాలు, భూములను కూడా పందాల్లో పెట్టారు. ముఖ్యంగా కీలక నాయకులు విజయాలపై పెద్ద మొత్తంలో పందాలు కాశారు. శ్రీకాకుళం, పలాస, నరసన్న పేట, పాతపట్నం, ఎచ్చెర్ల, చీపురుపల్లి, గజపతినగరం అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు విజయనగరం ఎంపీ సీటుపై వైసీపీ కార్యకర్తలు ఎక్కువగా పందాలు కాశారు. చీపురు పల్లిలో బొత్సపై రెండు, మూడు రెట్లు అదనంగా ఇచ్చి పందాలు కాసిన వారంతా మునిగిపోయారు. ఆ షాక్ నుంచి ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారు. అలాగే నగర పరిధిలో ఓ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థికి లభించే ఓట్లపై పందాలు సాగాయి. అలాగే నగరంలో 'నార్త్', 'వెస్ట్', అనకాపల్లి జిల్లాలో మాడుగుల నియోజక వర్గాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుస్తారని ఆ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు భారీగా పందాలు కాశారు. కానీ మూడు చోట్ల ఓడిపోవడంతో లక్షలు పోగొట్టుకున్నారు. పందాలు కాసిన వారంతా పార్టీ ఓటమి కంటే తమ డబ్బు పోయి నందుకే ఎక్కువ బాధపడుతున్నారు.

విద్యా కానుకల పంపిణీపై సందిగ్ధం

... 5వ పేజీ తరువాయి

వాయిదా పడింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత దీనిపై నిర్ణయం తీసుకుంటుందని ఉన్నతాధికారుల నుంచి సంకేతాలు వచ్చాయి. ఇందుకు సంబంధించి శనివారం నిర్వహించిన వెబెక్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీచేశారు. విశాఖ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 77,500మంది వరకు చదువుకుంటున్నారు. వారి కోసం విద్యా కానుకలు కొద్దిరోజులుగా జిల్లాలో మండల రీసోర్స్ కేంద్రాలకు చేరుతున్నాయి. ఇప్పటివరకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు రాగా పాఠ్యపుస్తకాలు గాజువాకలో గల గోదాముకు వచ్చాయి. ఈ ఏడాది ఎన్నికలు జరిగినందున బ్యాగులు, నోట్ పుస్తకాలపై ముఖ్యమంత్రి ఫొటో లేకుండా చూడాలని విద్యాశాఖను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ నేపథ్యంలో కానుకల కొనుగోలు సమయంలో అధికారులు జాగ్రత్తపడ్డారు. కాగా బూట్లు, బెల్టులు, నిఘంటువులు రావలసి ఉంది. వీటి పంపిణీపై ప్రభుత్వం నుంచి తుది ఆదేశాలు రావలసి ఉందని అధికారులు చెబుతున్నారు.


రూట్ క్లియర్

... 5వ పేజీ తరువాయి

తొలగిస్తామని చెప్పి వారిని పోలీసులు అక్కడి నుంచి పంపించేశారు. ఈ నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం ఉదయం నేరుగా నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్‌కు ఫోన్ చేసి, ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని టైకూన్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన బ్లాక్స్‌ను తక్షణం తొలగించాలని కోరారు. రాత్రి వేళ ట్రాఫిక్ తగ్గినపుడు వాటిని తొలగిస్తామని సీపీ హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం రాత్రి పది గంటల సమయంలో ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ క్రేన్‌తో రోడ్డు బ్లాక్స్‌ను తొలగించారు. ఈ నిర్ణయంపై వాహనచోదకులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఏయూ వీసీ ప్రసాదరెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ డిమాండ్


మాట్లాడుతున్న రాజు గౌడ్, తదితరులు

పెదవాల్తేరు (విశాఖపట్నం), జూన్ 8: ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉప కులపతి పీవీజీడీ ప్రసాదరెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పెదవాల్తేరులోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏయూ వీసీ ఈ ఐదేళ్లు వైసీపీ ప్రతినిధిగా పని చేశారని, అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వీసీ అక్రమాలపై తక్షణం ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో వీసీ ప్రసాదరెడ్డి 19 కోర్సులను ఎత్తివేసి విద్యార్థులను చదువుకు దూరం చేశారన్నారు. బోధన, బోధనేతర సిబ్బందిని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టించారని ఆరోపించారు. అస్మదీయులకు అర్హత లేకపోయినా అడ్డగోలుగా పోస్టులు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం క్యాంపస్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వ వైభవం రావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీసీ ప్రజా సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు, విద్యార్థి నాయకుడు సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

డాబాగార్డెన్స్, జూన్ 8: డాబాగార్డెన్స్ శ్రీ శివరామకృష్ణ దేవస్థానంలోని ఉపాలయంగా ఉన్న అయ్యప్పస్వామి ఆలయ 13వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంధి రాజేష్ రామా దంపతుల ఆధ్వర్యంలో అర్చకుడు జి.భార్గవశర్మ స్వామివారికి నదీ జలాలు, సుగంధ ద్రవ్యాలు, పంచామృత అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఈవో జీవీ రమాబాయి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గురుస్వామి డీవీఎన్ మూర్తి, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, నాగచంద్రరావు శారద, రమణారెడ్డి, ఎస్.సోమరాజు, ఆలయ సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

డ్యాన్సర్స్ హబ్ వేడుకలు

మురళీనగర్, జూన్ 8 ; మురళీనగర్‌లోని డ్యాన్సర్స్ హబ్ ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డీ 16 ఛాంపియన్‌షిప్ టైటిల్ విన్నర్ షాహిద్, ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన మిస్ ఆంధ్రా పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన తన్వి రిషిక ప్రదర్శనలిచ్చారు. డ్యాన్సర్స్ హబ్ నిర్వాహకులు సతీష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైశాఖీ స్పోర్ట్సు పార్కు అధ్యక్షుడు సనపల.వరప్రసాద్ పాల్గొన్నారు.

CLASSIFIEDS

ASTROLOGY
★ శ్రీ సాయిదుర్గ జ్యోతిష్యాలయం. 8 సం။లుగా స్థిరంగా ఉన్నారు. స్త్రీ / పు ప్రేమ పెళ్ళి, వ్యాపారం, గ్రహదోష, వశీకరణ, ఎటువంటి సమస్యలకైనా 21 రోజులలో పరిష్కారం. SR మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. సంప్ర။ 7702201190 AJV_183392

EDUCATION
DISTANCE EDUCATION
★ Degree, MBA, B.Tech., Diploma admissions available with pass guarantee. Failed students also can apply. Ph: 7997296796 AJV_183391

FOR SALE
★ ఎండాడ మెయిన్‌రోడ్‌లో 2400 sft. తో రన్నింగ్‌లో ఉన్న అన్ని సదుపాయాలు కలిగిన రెస్టారెంట్ అమ్మకానికి కలదు. సంప్ర။ 9493627459 AJV_183377

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

FLATS FOR SALE
★ పెందుర్తి, ప్రశాంతినగర్‌లో 3 BHK, 1390 sft., 2 BHK, 1110 sft., BRTS రోడ్డుకు అర కి.మీ. దూరంలో Flats అమ్మకమునకు కలవు. (Ready to Occupy) సంప్ర: 9885708968, 8886078968 AJV_183376

PLOTS FOR SALE
★ పెందుర్తి, సబ్బవరం హైవే దగ్గర 30/40 ft. తారు రోడ్డుతో గజం @ 8500/- & ఎల్.కోట, బొద్దాం దగ్గర 30 ft. రోడ్స్, ల్యాండ్ కన్వర్షన్, మామిడి, నిమ్మ, కొబ్బరి మొక్కలతో గజం 4500/-. సంప్ర။ 9885957795 AJV_183383
★ VUDA Plot - 179 sq.yds. S/F 33 ft. Road, Simhapuri Layout, BRTS 200 ft. Road 1/2 km Simhachalam to Vepagunta Road. Cont.: 8309494629, 9885180930 AJV_183371
★ గాజువాకకి 13 km లో ఎర్రచందనం మొక్కలతో ఫార్మ్ ల్యాండ్ కలదు. ఓపెనింగ్ ఆఫర్ - రిజిస్ట్రేషన్ ఫ్రీ. 111 గజాలు ఆపైన ప్లాట్స్ కలవు. సంప్ర: 9703900583 AJV_183381
★ శారదాపీఠం వెనుక 3 BHK (Flat) ఫ్లాట్స్ 63L + అచ్యుతాపురం బ్రాండిక్స్ దగ్గర 2 BHK 35L. లోను కలదు. సంప్ర။ 8297135127 AJV_192848
★ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువలో 100 గజాల వుడా స్థలం కేవలం 10 లక్షల రూ။ మాత్రమే. లోను కూడా కలదు. సంప్ర။ 9985926894, 8639700902 AJV_192849

JOBS
★ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ఫోన్: 9246234599. AJV_183372

AYURVEDA
★ ధనవంతి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. తక్షణమే కాల్ చేయండి 7411665060 AJH-002397

For Advertisement Contact :
9963231176, 9966165093



ఎస్టీబీఎల్‌లో పూజలందుకున్న శ్రీవారు

ఎస్టీబీఎల్‌లో శ్రీవారికి ప్రత్యేక పూజలు

అక్కిరెడ్డిపాలెం, జూన్ 8: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున వేంకటేశ్వరస్వామిని వేదపండితులు శనివారం పంచామృతాలతో అభిషేకించాక తోమాలసేవ, ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం ప్రత్యేక వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేసి వేద పండితులు ప్రత్యేక పుష్పాలతో స్వామివారికి సహస్రనామార్చనతో పాటు నక్షత్ర హారతి, కుంభ హారతి పూజలను వైభవంగా జరిపారు. నిర్వహించారు.

పెదగంట్యాడ: జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీలోని వెంకటాద్రిపై ఉన్న వేంకటేశ్వరస్వామికి శనివారం సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు చేశారు. వైజాగ్ స్టీల్స్ డీజీఎం సుబ్బయ్య గణేశ్‌బాబుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్న సమారాధన చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలను నిర్వహించారు.

పెందుర్తి: ఇక్కడి వెంకటాద్రిపై ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పలువురు భక్తులు శ్రీవారికి తులాభారం కింద మొక్కులు చెల్లించారు. ముందుగా వేంకటేశ్వరస్వామి మూలవిరాట్‌కు అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీవారిని దర్శించుకున్నారు.

జీవీఎంసీకి తాగునీటి ట్యాంకర్ అందజేత

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 8: విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీకి తాగునీటి ట్యాంకర్‌ను అందజేసింది. స్టీల్‌ప్లాంట్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ట్యాంకర్ తాళాలను జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ సన్యాసిరావుకు స్టీల్‌ప్లాంట్ సీజీఎం (సర్వీసెస్) ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ సీజీఎం మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిసర ప్రాంతాలకు, ఉక్కు నిర్వాసితులకు తాగునీరు అందించేందుకు గాను ట్యాంకర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సింధియా రోడ్డులో చెట్ల కొమ్మల నరికివేత

సింధియా, జూన్ 8: సింధియా రోడ్డులో విద్యుత్ వైర్లపై వేలాడుతున్న చెట్ల కొమ్మలను మల్కాపురం విద్యుత్ శాఖ సిబ్బంది శనివారం ఉదయం తొలగించారు. వైర్లపై చెట్ల కొమ్మలు వేలాడుతుండడం వల్ల తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లుతుండడంతో పాటు వైర్ల నుంచి నిప్పురవ్వలు పడుతుండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతునారు. అందువల్ల విద్యుత్ శాఖ సిబ్బంది సింధియా జంక్షన్ నుంచి న్యూకాలనీ కూడలి వరకు వైర్లపై వేలాడుతున్న చెట్ల కొమ్మలను నరికివేయించారు.

వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు

అగనంపూడి, జూన్ 8: గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. వార్డు పరిధిలోని పాత అగనంపూడి, పరిసర ప్రాంతాల్లో శనివారం ఆయన ఈపీడీసీఎల్ సిబ్బందితో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ఎక్కడెక్కడ వీధి దీపాల అవసరమో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాల్లో వెలగని వీధి దీపాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తి స్థాయి వీధి దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు కరణం జగదీశ్, సిండిగి సింహాచలం, హరిబాబు, వెంకటరావు, తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

- **సత్యభామ :** సంగం, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), శ్రీహరిపురం (ఎస్.వి.సి.లిఖిత)
- **లవ్ మౌళి :** శారద, లక్ష్మీ (గాజువాక)
- **గోల్డ్ నెం.1 :** శ్రీకాంతి
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** శరత్, లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, సౌజన్య (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)
- **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)
- **లవ్‌మీ :** గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 30, టమాటా 46, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 30, పచ్చిమిర్చి 58, కాకరకాయలు 44, బీరకాయలు 46, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 42, క్యాబేజీ 25, క్యారెట్ 28, దొండకాయలు 22, బంగాళదుంపలు 29, అరటికాయ (పె) 6, మునక్కాడలు (కిలో) 58, అల్లం (పాతది) 156, బరబటి 40, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 110, పొటల్స్ 38, కీరదోస 28, క్యాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 64, దేముడుచిక్కుడు 66, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	460
విజయనగరం	464
శ్రీకాకుళం	464

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 125
ఫారం ధర	-- 145
విత్ స్కిన్	-- 260
స్కిన్‌లెస్	-- 270

పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు



పల్లాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర

గాజువాక, జూన్ 8: గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లా శ్రీనివాసరావును ఇక్కడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, ప్రధాన కార్యదర్శి పోలిమేర రవీంద్ర, ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజులు శనివారం కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోనే పల్లా అత్యధిక మెజారిటీ సాధించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రజలు కోరుకున్న ప్రభుత్వం వచ్చిందని, ఇకపై అందరికీ అంతా మంచి జరుగుతుందని వారు ఆకాంక్షించారు. గాజువాకలో చేపట్టే అన్ని కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ తరపున తాము పూర్తిగా సహాయ సహకారాలను అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీనంకొండ పావని, బాల రాజేశ్వరరావు, వసంతవర్మ, సంతోష్‌కుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: గాజువాక ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లా శ్రీనివాసరావును ఏపీ జేఏసీ జిల్లా కమిటీ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసింది. పల్లాను కలిసిన వారిలో ఏపీ జేఏసీ (అమరావతి) ప్రతినిధులు సత్తి నాగేశ్వరరెడ్డి, కేఏస్ రావు, ఎస్ఏ త్రినాథరావు, సీహెచ్‌వీ రమేశ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు సిద్ధిగణేశ్, జీవీ ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేశ్, తదితరులు ఉన్నారు.



రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న 'పల్లా' తదితరులు



రామోజీరావు చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న గణబాబు, తదితరులు

పత్రికా రంగానికి రామోజీరావు లేని లోటు తీరనిది

గాజువాక ఎమ్మెల్యేగా ఎన్నికైన 'పల్లా'

పలుచోట్ల 'చెరుకూరి'కి నివాళి

గాజువాక, జూన్ 8: పత్రికా రంగానికి వన్నె తెచ్చిన ఈనాడు పత్రికాధిపతి చెరుకూరి రామోజీరావు లేని లోటు తీరనిదని గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం వేకువజామున రామోజీరావు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ గాజువాకలోని టీడీపీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పల్లా శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిం చిన వ్యక్తి రామోజీ అని, పత్రికా రంగానికి చేసిన ఆయన సేవలు విశేషమైనవన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఇక్కడి బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన కార్యక్రమంలో రామోజీరావుకు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కోగంటి లెనిన్‌బాబు నివాళులర్పించారు.

గోపాలపట్నం: రామోజీరావు మృతి పట్ల పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పి.గణబాబు విచారం వ్యక్తం చేశారు. తమ నివాసంలో ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ 'ఈనాడు'ను స్థాపించి పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించి జాతీయ స్థాయిలో కీర్తినార్జించిన ఘనుడు రామోజీరావు అని అన్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

మల్కాపురం: రామోజీరావు మృతికి చింతిస్తూ టీడీపీ, బీజేపీ నాయకులు సంతాప కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పత్రికా రంగానికి రామోజీరావు లేని లోటు పూడ్చలేనిదన్నారు. అలాగే మల్కాపురంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద టీడీపీ 61వ వార్డు మజ్జి సోమేశ్ ఆధ్వర్యంలో, గాజువాక ఆర్టీసీ డిపో వద్ద బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి పోలిమేర శ్రీను ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమాలను చేపట్టారు.

కూర్మన్నపాలెం: పత్రికా రంగంతో పాటు పలు రంగాలలో చెరగని ముద్ర వేసిన అక్షర బ్రహ్మ రామోజీరావు మృతికి చింతిస్తూ నివాళులు అర్పిస్తున్నామని వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ బండి సురేశ్‌కుమార్, డైరెక్టర్ వీవీ కృష్ణారావులు పేర్కొన్నారు. 88వ వార్డు వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలో ఏర్పాటు చేసిన సంతాప సభలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తెలుగువారి అక్షర వెలుగులో ఉండే గుండెచప్పుడు రామోజీరావు అని వారన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు చిన్న సురేశ్, శ్రీను, సునీల్, గణేశ్, వి.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ 87వ వార్డు కార్యాలయంలో రామోజీరావు చిత్రపటం వద్ద రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ ఆధ్వర్యలో పలువురు నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. బొండా జగన్ మాట్లాడుతూ పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రామోజీరావు సొంతమన్నారు.



నాయుడుతోటలో రామోజీకి నివాళులర్పిస్తున్న గండి బాబ్జీ, తదితరులు



రామోజీరావుకు నివాళులర్పిస్తున్న వైజాగ్ ప్రొఫైల్స్ ప్రతినిధులు

పెందుర్తి-రూరల్: రామోజీరావు మృతి పట్ల విచా రం వ్యక్తం చేస్తూ మాజీ సర్పంచ్ ఆళ్ల తాతారావు ఆధ్వర్యంలో లక్ష్మీపురం నాలుగు రోడ్ల కూడలిలో సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పలువురు ఉద్యోగులు అంజలి ఘటించారు.

పెదగంట్యాడ: పెదగంట్యాడ జంక్షన్‌లో నిర్వహించిన సంతాప సభలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి టీడీపీ జిల్లా ఉపాధ్య క్షుడు పులి వెంకటరమణారెడ్డి, నాయకులు పెద్దాడ సోమునాయుడు, ఎం.పెంటయ్య, తదితరులు నివాళులర్పించారు. పత్రికా రంగానికి రామోజీరావు చేసిన సేవలు కొనియాడారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేపగుంట: నాయుడుతోట జంక్షన్‌లోని బాలాజీ హోటల్ యాజమాని బాలాజీ రాము ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో రామోజీరావు విలువలను పాటించడంతో పాటు అనేక సంస్థలను నెలకొల్పి ఎంతోమందికి ఉపాధి కల్పించారన్నారు. కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, బాలాజీ రాము, కృష్ణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తరాంధ్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిని సస్పెండ్ చేయాలి'

విశాఖపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి రాకేశ్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. దొండపర్తిలోని సింకా గ్రాండ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అంబటి కృష్ణ మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డి విధానాలు హద్దులు దాటిపోతున్నాయని, అందువల్ల ఆయనను సస్పెండ్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ముఖ్య నాయకులు మాణిక్యం ఠాకూర్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిని దూషిస్తూ రాకేశ్‌రెడ్డి మాట్లాడే తీరే బాగోలేదన్నారు. ఉత్తరాంధ్ర ఇన్‌చార్జిగా రాకేశ్‌రెడ్డి ఇక్కడి కేడర్‌ను రకరకాలుగా హింసించారని, డీసీసీ ప్రెసిడెంట్‌లను గుప్పిట్లో పెట్టుకుని ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరించారన్నారు. అనేక మంది నాయకుల నుంచి రూ.లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డి మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. పార్టీ అధిష్ఠానం ఇప్పటికైనా కళ్లు తెరిచి విలువలతో కూడిన రాజకీయాలు చేసేవారికి అవకాశాలు కల్పించాలన్నారు. సమావేశంలో ఉత్తరాంధ్రకు చెందిన పార్టీ నాయకులు హైదరాలి సింకా, ఉమ్మిడి భాస్కరరావు, తెడ్డు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని పెయింటర్ ఆత్మహత్య



కోల రాజు మృతదేహం

పెందుర్తి, జూన్ 8: ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెందుర్తిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో నివాసం ఉంటున్న కోల రాజు (40) స్థానికంగా పెయింట్ పనులు చేస్తుంటాడు. శనివారం పనికి వెళ్లేందుకు బయటకు వచ్చి మళ్లీ ఇంటికి వెళ్లి పోయాడు. ఆయన భార్య శ్యామల సింహాచలం వద్ద గల ఓ దుకాణంలో కొబ్బరికాయలు విక్రస్తుంటుంది. ఈ క్రమంలో ఆమె భర్తకు ఫోన్ చేస్తే ఎంతసేపటికీ తీయకపోవడంతో ఈ విషయాన్ని తమ ఇంటి సమీపంలో ఉంటున్న వాళ్లకు తెలిపింది. దీంతో వారు శ్యామల ఇంటికి వెళ్లి చూడగా రాజు ఉరి వేసుకుని కనిపించాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలిం చారు. రాజు ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని సీఐ ఎల్.రామకృష్ణ తెలిపారు. మృతుని తల్లి నూకాలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఒకరి మృతి

ఆరిలోవ, జూన్ 8 : దారపాలెం బీఆర్‌టీఎస్ రోడ్డులో శనివారం ఉద యం రెండు బైక్‌లు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మారిక వలసకు చెందిన పొట్నూరు కిశోర్ (42) కారం వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తుంటాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యాపారం రీత్యా శనివారం బాకీల వసూలు కోసం ఇంటి నుంచి బైక్‌పై ఆరిలోవ వస్తుండగా దారపాలెం బీఆర్‌టీఎస్ రోడ్డులో సింహాచలం నుంచి బైక్‌పై ఎదురుగా వస్తున్న తేజ అనే యువకుడు ఢీకొన్నాడు. దీంతో కిశోర్‌కు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందగా, తేజకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా గాయత్రీదేవి ఆలయ వార్షికోత్సవం

వేపగుంట, జూన్ 8: నాయుడుతోట కూడలిలో ఉన్న వేద మాత గాయత్రీదేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీమాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు శ్రీలక్ష్మీగణపతి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి హోమం, పూర్ణాహుతిలో శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన బండారు సత్యనారాయణ మూర్తి, పి.గణబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, నాయకులు సీతంరాజు సుధాకర్, ద్రోణంరాజు శ్రీవాత్సవ్, పీలా శ్రీనివాస్, కార్పొరేటర్ బల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం చేపట్టిన అన్న సమారాధనలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి

కూర్మన్నపాలెం, జూన్ 8: కాలుష్య నివారణకు అందరూ మొక్కలు నాటాలని కార్పొరేటర్ బొండా జగన్, ఏఎంవోహెచ్ కిరణ్‌కుమార్‌లు కోరారు. 87వ వార్డు పరిధి తిరుమల నగర్ ఆర్‌డబ్ల్యూఏ ఆధ్వర్యంలో శనివారం వివిధ పార్కుల్లో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ నివారణ, నీటి పొదుపు, తదితర అంశాలపై కాలనీ అసోసియేషన్ కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమన్నారు. కాలనీ ప్రతినిధులు నాగభూషణం, విశ్వేశ్వరరావు, పరమానందం, పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గారడీ బృందంతో అప్పన్న దర్శనానికి వెళుతున్న గణబాబు

కాలినడకన సింహగిరికి గణబాబు

గోపాలపట్నం, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన పి.గణబాబు శనివారం ఉదయం గోపాలపట్నంలోని తమ నివాసం నుంచి కాలినడకన సింహగిరికి వెళ్లారు. గారడీ బృందంతో కలిసి ఆయన సింహగిరికి చేరుకుని వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకోవడంతో పాటు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన టీడీపీ కార్పొరేటర్లు, నాయకులు, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గవరపాలెం నుంచి టీడీపీ నాయకులు..

పెందుర్తి: ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో శనివారం మండలంలోని గవరపాలేనికి చెందిన టీడీపీ నాయకులు చలో సింహాచలం మహా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ సర్పంచ్ కోరుబిల్లి సుందరరావు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు గవరపాలెం నుంచి సింహాచలం వరకు 30 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేశారు. వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సుందరరావు మాట్లాడుతూ సీఎంగా చంద్రబాబు, పెందుర్తి, మాడుగుల, పశ్చిమ ఎమ్మెల్యేలుగా పంచకర్ల రమేశ్‌బాబు, బండారు సత్యనారాయణమూర్తి, పి.గణబాబుతో పాటు అనకాపల్లి ఎంపీగా సీఎం రమేశ్ విజయం సాధించడంతో కాలినడకన సింహగిరికి చేరు కుని అప్పన్న స్వామిని దర్శించుకున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు చెల్లారావు, నరసింగరావు, శ్రీనివాసరావు, జగదీశ్, అశోక్, జనార్దనరావు, శ్యామలరావు, తదితరులు పాల్గొన్నారు



పంచకర్ల రమేశ్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

'పంచకర్ల'ను కలిసిన మండల అధికారులు

పెందుర్తి, జూన్ 8: పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికయిన పంచకర్ల రమేశ్‌బాబును శనివారం మండలంలోని పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణశాఖ అధికారులు పంచకర్లను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే ఏపీ జేఏసీ సభ్యులు నాగేశ్వరరెడ్డి, త్రినాథ్ లతో పాటు పలువురు ఉద్యోగులు పంచకర్లతో భేటీ అయ్యారు.

లోకేశ్‌ను కలిసిన టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు



లోకేశ్‌తో రజనీకాంత్ కరచాలనం

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 8: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరిలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నారా లోకేశ్‌ను టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.రతన్‌కాంత్ శనివారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో వైసీపీ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులపై అనేకదుర్మార్గాలకు పాల్పడిందని, అయినప్పటికీ గడిచిన ఐదేళ్లలో టీఎన్ఎస్ఎఫ్ చేసిన పోరాటాలను లోకేశ్‌కు వివరించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా రతన్‌కాంత్ పేర్కొన్నారు.

సెయింట్ ఆన్స్ కళాశాలలో వర్క్‌షాప్

మల్కాపురం, జూన్ 8: స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్వయంప్రతిపత్తి హోదా కల్పించిన సందర్భంగా శనివారం వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరంగం మాధ్యూ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ప్రకారం ప్రతి కళాశాల క్రమక్రమంగా పనితీరులో నాణ్యను ప్రదర్శిస్తూ స్వయం ప్రతిపత్తిని పొందాలన్నారు. విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో సెయింట్ ఆన్స్ కళాశాల స్వయంప్రతిపత్తి పొందిన మొదటి కళాశాల, ఈ విజయం వెనక యాజమాన్యం కాలేజీ యజమాన్యం, అధ్యాపకుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. ఆదివారం కూడా వర్క్‌షాప్ జరగనున్నది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, తదితరులు పాల్గొన్నారు.

గురుమూర్తి స్మారక పురస్కారాల పోస్టరు ఆవిష్కరణ

అగనంపూడి, జూన్ 8: ఇక్కడి సీడబ్ల్యూసీ ఆవరణంలో శనివారం కంచిపాటి గురుమూర్తి స్మారక పురస్కారాల పోస్టరును గీతాచార్య భక్తి గీతాంజలి వ్యవస్థాపకులు సీపాన రమేశ్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవీన తెలుగు కవులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గురుమూర్తి స్మారకార్థం కథలు, కవితల పోటీలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 15వ తేదీలోగా 9490805404 సెల్ నంబర్‌ను సంప్రతించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కంచిపాటి వెంకట్, బి.సత్యనారాయణ, కె.ఫైడిరాజు, బీవీ సుబ్బారావు, మాణిక్యం, మస్తాన్‌రెడ్డి, డీఎన్ఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మెదడులోని కణుతుల పట్ల అవగాహన ఉండాలి

అక్కిరెడ్డిపాలెం, జూన్ 8: మెదడు కణాలలో ఏర్పడే కణుతుల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండడంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ న్యూరోసర్జన్ కె.అచ్చయ్యానాయుడు అన్నారు. అంతర్జాతీయ మెదడు కణుతుల దినోత్సవం సందర్భంగా షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన మెదడు కణుతుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు అంశాలను వివరించారు. తలనొప్పి సర్వసాధారణం అయినప్పటికీ కొన్నిమార్లు మెదడులో కణుతుల వల్ల వచ్చే తలనొప్పి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాటిని సకాలంలో గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని కోరారు. మెదడులో కణుతుల నివారణ కోసం ప్రస్తుతం అనేక ఆధునిక శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

నడుపూరు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

పెదగంట్యాడ, జూన్ 8: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో నడుపూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని దేవిక జిల్లా స్థాయిలో 149 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే జిల్లా స్థాయిలో కె.వర్షిని ద్వితీయ, దినేష్ తృతీయ, లోకేశ్, వరుణ్ నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. అలాగే సుహాసిని గీతిక, తేజేశ్వరరావు, కౌశిక్ బాలాజీలు ఎనిమిది, తొమ్మిది, పదో స్థానాలను సాధించారు. జిల్లా స్థాయిలో మొదటి ఇరవై స్థానాల్లో నడుపూరు హైస్కూల్ విద్యార్థులు పదమూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శ్రీదేవి, పలక మాధవి, నరసింహ, సుకేశని, తదితరులను హెచ్ఎం ప్రశంసించారు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం, ఫోన్ : 0891-2788472

సీల్డ్ టెండర్లు మరియు వేలం

SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 15-02-2022 స రూ. 13,02,222/- (అక్షరములా పదమూడు లక్షల రెండు వేల రెండు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) తేది 31-01-2022 నాటికి దర్శిలా వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసినదిగా 1. శ్రీమతి మామిడి లక్ష్మి, W/o. మహేష్, 2. శ్రీ మామిడి మహేష్, S/o. (లేటు) మంగరాజు వారికి నోటీసులు ఇచ్చియున్నారు. మరియు SARFAESI చట్టంలోని 13(4) క్రింద తే 20-07-2022 దీన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం వారికి తనఖా పెట్టిన ఈ దిగువ సుదహరించిన స్థిరాస్తిని SARFAESI చట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ స్వాధీనం చేసుకున్నారు. మరియు "ఎక్కడ వున్నది అక్కడ, ఎలా వున్నది అలాగ" వేలం వేయుటకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం ఫోన్ నెం. 0891-2788472 వద్ద తేది 10-07-2024 ఉదయం 10-00 గంటలకు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఈ దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి నిర్ణయించినారు.

సీల్డు టెండర్లు ఓపెన్ చేయు తేది : 10-07-2024 బుధవారం ఉదయం 10-00 గంటలకు

సీల్డు టెండర్లు మరియు వేలం వేయు స్థలం : ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం

తనఖా ఆస్తి వివరములు	బకాయి మొత్తం 30-04-2024 తేది నాటికి	రిజర్వు ధర రూ.	బయానా రూ. (EMD 10%)
జి.వి.యం.సి., విశాఖపట్నం, టి.ఎస్. నెం. 461 పరిధిలో విశాఖపట్నం, చంగలరావుపేట, చట్టలవారి వీధిలోని వార్డు నెం. 7, బ్లాక్ నెం. 5, డోర్ నెం. 20-112-72గాగల గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్‌గాగల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు. హద్దులు : తూర్పు : అయిసెట్టి కనకరత్నం గారి ఇల్లు, దక్షిణం : అయిసెట్టి కనకరత్నం గారి ఇల్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : షేక్ పెద మస్తాన్ గారి ఇల్లు, మొత్తం విస్తీర్ణం : 60 చ.గజములు	10,65,902/-	32,40,000/-	3,24,000/-

నియమ నిబంధనలు :

1. వేలంలో పాల్గొనేందుకు కాగోరు బిడ్డర్లు తిరిగి చెల్లించబడే డిపాజిట్ (EMD)ను ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం పేరున చెల్లించబడేలా పే-ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. కృతార్థులైన బిడ్డర్ల విషయంలో సదరు డిపాజిట్ సర్దుబాటు చేయబడును. అధీకృత అధికారిచే వేలం అమ్మకం నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు పే-ఆర్డర్ / డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా బిడ్‌ను సీల్డ్ కవర్‌లో ఉంచి తేది 09-07-2024 సాయంత్రం 6-00 గంటలలోగా పైన తెలిపిన బ్రాంచి నందు దాఖలు చేయాలి.
2. బయానా కోసం పే-ఆర్డర్/ డి.డి. లేకుండా దాఖలు చేసిన బిడ్ ఖచ్చితంగా తిరస్కరించబడును.
3. ఎట్టి కారణాలు తెలియజేయకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను / ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా వేలం అమ్మకమును వాయిదా వేయుటకు / పోస్ట్‌పోన్ చేయుటకు, / రద్దు చేయుటకు అధీకృత అధికారికి హక్కు కలదు. బిడ్లు తిరస్కరించబడితే, ప్రైవేటు ఒప్పందం ద్వారా ఆస్తుల అమ్మకం కోసం ఏ టెండర్లదారులతోనైనా లేదా కాగోరు బిడ్డర్లతో నైనా లేదా ఇతర పార్టీలతోనైనా అధీకృత అధికారి సంప్రదింపులు జరిపి ఆస్తిని అమ్మకము చేయవచ్చును.
4. అత్యధిక బిడ్డరుకు ఆస్తిని విక్రయించబడును.

తేది : 08-06-2024, విశాఖపట్నం

అధీకృత అధికారి, మధురవాడ బ్రాంచి

ఎర్నిమాంబ ఆలయంలో వంశీకృష్ణ పూజలు



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న వంశీకృష్ణ

జ్ఞానాపురం, జూన్ 8: దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం జ్ఞానాపురంలోని అచ్చియ్యమ్మపేట గ్రామదేవత ఎర్నిమాంబను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ ఈవో సురేష్‌బాబా అర్చకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి వంశీకృష్ణ పట్టుబట్టలు సమర్పించారు. ఎన్నికల్లో వంశీకృష్ణ గెలిస్తే 108 కొబ్బరి కాయలు కొడతానని స్థానిక జనసేన నాయకులు గవర రమణ మొక్కును వంశీకృష్ణ చేతులమీదుగా తీర్చుకున్నారు. ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 41వార్డు టీడీపీ అధ్యక్షుడు ఐతిమధుబాబు, గవర రమణ, స్థానిక టీడీపీ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

టికెట్ తనిఖీ సిబ్బందికి బాడీ వోర్న్ కెమెరాలు



మాట్లాడుతున్న డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్

విశాఖపట్నం, జూన్ 8: రైళ్లల్లో టికెట్ తనిఖీ ప్రక్రియను మెరుగుపరచడంలో భాగంగా బాడీ వోర్న్ కెమెరాలనురైల్వే శాఖ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం తన కార్యాలయంలో టికెట్ తనిఖీ సిబ్బందికి బాడీ వోర్న్ కెమెరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెట్ తనిఖీ సమయంలో ప్రయాణికులకు పారదర్శకత, జవాబుదారీతనం కల్పించేందుకు ఈ కెమెరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు కెమెరాలలో నిక్షిప్తమైన ఫుటేజీ సాక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కెమెరాల ద్వారా టికెట్ తనిఖీల్లో ఎటువంటి వ్యత్యాసాలకు తావులేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీసీఎం కే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి విజయంపై నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ హర్షం

మహారాణిపేట, జూన్ 8: ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ యూనియన్ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, రా ష్ట్రంలో కూటమి అత్యధిక స్థానాల్లో గెలుపొంది నూతన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కూడిన నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. తమ సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద నర్సింగ్ స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలన్నారు.

జగదాంబ
LASER 4K 70MM A/c
11.00, 2.30, 6.30, 10.00

శారద
DOLBY DIGITAL A/c
11.00, 2.30, 6.30, 10.00

రమాదేవి
4K A/c
2.30, 7.00







ప్రాణం తీసిన జీవీఎంసీ నిర్లక్ష్యం

- రక్షణ లేని కాలువలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి
- రైల్వే రిజర్వేషన్ కేంద్రం సమీపంలో ఘటన

అల్లిపురం, జూన్ 8: జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. గ్రేటర్ 32వ వార్డు పరిధిలోని రైల్వే రిజర్వేషన్ కేంద్రం సమీపంలో ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద శనివారం మధ్యాహ్నం ఈఘటన చోటు చేసుకుంది. ప్రత్యక్షంగా ఈ ఘటనను చూసిన గణేష్ కార్తీక్ అనే యువకుడుతోపాటుస్థానికులు అందించిన వివరాలివి.. రోడ్డుపై నడుచుకు వెళ్తున్న ఆ గుర్తుతెలియని వ్యక్తి ఆకస్మాత్తుగా తూలి పక్కనే ఉన్న రక్షణ గట్టులేని కాలువలో పడిపోయాడు. వెంటనే విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు మూడునుంచినాలుగు అడుగులు మేరలోతున ఉన్న ఈ కాలువలో స్థానిక యువకుని సహాయంతో ఆ వ్యక్తిని బయటకు తీశారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న ఆ వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి, 108కు సమాచారమిచ్చారు. అంబులెన్స్ వచ్చే సమయానికే ఆ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని కేజీహెచ్‌లోని మార్చురీకి తరలించారు. అప్పటి వరకు చూసిన వ్యక్తి ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో ఈ ఘటనను చూసిన వారు హతాశులయ్యారు. దీనిపై ఇప్పటిరకుఎవరూ స్పందించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ ప్రమాదం కేవలం జీవీఎంసీ అధికారులు కాలువపై రక్షణ గట్టు ఏర్పాటు చేయకపోవడంతోనే చోటుచేసుకున్నట్టు స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల కాలువలో పూడికలు తీసిన జీవీఎంసీ సిబ్బంది అక్కడ ఎటు వం టి రక్షణ కల్పించకుండా వదిలేసినట్టు చెబుతున్నారు. దీంతో పాటు పూడికలు తీసేందుకు సమాంతరంగా ఉన్న రోడ్డును కూడా తవ్వి వదిలేశారు. సకాలంలో పనులు పూర్తిచేయకుండా వదిలేసి ఇలా ప్రజలు ప్రాణాలు బలిగొనడం తగదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ తంలో కూడా ఈ కాలువలో పడి ప్రమాదాలు చోటు చేసుకున్నా, జీవీఎంసీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జోన్-4 అధికారులు స్పందించి మరో ప్రమాదం జరగకుండా కాలువపై రక్షణ ఏర్పాటు చేయాలని, తవ్విన గోతును పూడ్చాలని డిమాండ్ చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన రక్షణ లేని కాలువ



మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

తెలుగు వారి కీర్తి పతాక రామోజీరావు

- సంతాప సభలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

మహారాణిపేట, జూన్ 8: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావుకు శనివారం నాయకులు ఘన నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన రామోజీరావు మృతి బాధాకరమన్నారు. పత్రికారంగంలో మేరునగధీరుడుగా ఆయన వెలుగొందారని కొనియాడారు. ఎన్నో వేల కుటుంబాలకు ఆయన ఉపాధి కల్పించారన్నారు. ఆయన ఆకస్మిక మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీఅనుబంధ సంస్థల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగదాంబ కూడలి: తెలుగువారి కీర్తి ప్రదాత ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావుఅని సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు అన్నారు. జగదాంబ వద్ద అన్న ఎన్టీఆర్ సేవా సమితి కార్యాలయంలో సంఘాల ప్రతినిధులు వేగిరాధాకృష్ణా, డి. సత్యనారాయణ , కె.శ్రీనివాస్ రామోజీరావు మృతికి సం తాపం ప్రకటించారు. రామోజీరావు పాత్రికేయ రంగంలో కృషి మరువలేనిదని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ కళాపీఠం స్వామి, బి.ఎస్. ప్రకాష్, పులి శ్రీను, దుక్కల మూర్తి, పాలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరని లోటని టీడీపీ 41వవార్డు అధ్యక్షుడు ఐతి మదుబాబు అన్నారు.పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

సీతమ్మధార: అక్షర యోధుడు రామోజీరావు మృతి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ప్రజలపై అత్యంత ప్రభావితమైన ముద్ర వేసిన రామోజీరావు ఎప్పటికీ జనాల మదిలో నిలిచి ఉంటరన్నారు. ఆయన దేశానికే తీరని లోటని అన్నారు. . ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో ప్రత్యేక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఎన్నో సవాళ్లు, సమస్యలను అధిగమించి విలువలతో జీవితాన్ని కొనసాగించారని అయన కొనియాడారు.

ప్రజాస్వామ్య విలువలకు పట్టం గట్టిన వ్యక్తి

డాబాగార్డెన్స్: ప్రజాస్వామ్య విలువలకు పట్టం గట్టిన రామోజీరావు మృతిని మరువలేమని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. రామోజీరావు మృతి నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఐటీఐ ప్రవేశాల దరఖాస్తు గడువు రేపటితో పూర్తి

కంచరపాలెం, జూన్ 8: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2024-2025 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి ప్రవేశాల ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ఈనెల 10వ తేదీతో ముగియనున్నది. పారిశ్రామిక శిక్షణ శాఖ గత నెల 9న నోటిఫికేషన్‌ను విడుదల చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సమీపంలో గల ప్రభుత్వ ఐటీఐకు వెళ్లి తమ ధ్రువపత్రాలను పరిశీలించుకున్న వారికి మాత్రమే త్వరలో జరగనున్న కౌన్సెలింగ్‌నకు అనుమతిస్తామని ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ధ్రువపత్రాల పరిశీలన సోమవారంతో ముగియనున్నది.

ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్లు

కంచరపాలెం, జూన్ 8: పదో తరగతి అనంతరం ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఇక నుంచి జిల్లా కార్యాలయానికి వెళ్లాల్సిన పనిలేదు. ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ కార్యాలయం లాగిన్ ద్వారా రిజిస్ట్రేషన్స్ చేసుకోవడానికి. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన యువత ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా తమ అర్హతలను ఎంప్లాయిమెంట్ సైట్ ద్వారా లాగిన్ అయి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చుని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సీహెచ్.సుబ్బిరెడ్డి పేర్కొన్నారు.

దిశ దివ్యాంగ సురక్షతో భద్రత: సీపీ



చిన్నారులతో మాట్లాడుతున్న సీపీ రవిశంకర్, తదితరులు

మహారాణిపేట, జూన్ 8: ఆపదలో ఉన్న దివ్యాంగులను కాపాడటానికి దివ్యాంగ సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని నగర పోలీసు కమిషనర్ ఏ రవిశంకర్ అన్నారు. బీచ్ రోడ్డులోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్‌లో సిటీ పోలీసు ఆధ్వర్యంలో దివ్యాంగులకు దిశా దివ్యాంగ సురక్షపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీ , ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి విచ్చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, దేశ వాప్తంగా ఉన్న మూడు కోట్లమంది దివ్యాంగులకు దివ్యాంగ సురక్షతో ద్వారా మేలు చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా హర్ష సాయి మాట్లాడుతూ దిశా దివ్యాంగ సురక్షకు తనను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారన్నారు.

ఉద్యోగ వ్యతిరేకతతోనే వైసీపీ పరాజయం

- జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వామనరావు



మాట్లాడుతున్న వామనరావు

డాబాగార్డెన్స్, జూన్ 8: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయానికి ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులలో నెలకొన్న తీవ్ర వ్యతిరేకతే ప్రధాన కారణమని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వీవీ వామనరావు అన్నారు. డాబాగార్డెన్స్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 14, 67 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఉన్నారన్నారు. వారి కుటుంబ సభ్యులు ముగ్గురు చొప్పున లెక్క వేసినా, 42 లక్షల మంది అవుతారన్నారు. ఉద్యోగులవిషయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందన్నారు. హెచ్ఆర్ఏ 16 శాతానికి తగ్గించారని, ఐఆర్ కంటే ఫిట్‌మెంట్ కోతతోపాటు ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.20 వేల కోట్ల బకాయిలు ఉండడంతో ప్ర భుత్వంపై తీవ్రవ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్‌ను ఓడించడం ద్వారా దేశాన్ని ఆర్థికంగా ప్రజలు కాపాడారని అభిప్రాయపడ్డారు. సంక్షేమ పథకాలను అవసరానికి తగిన రీతిలో ఇవ్వాలని సూచించారు. జీవీఎంసీ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని, మళ్లీ ఉద్యోగులకు 010 ద్వారా కాకుండా మున్సిపల్ చట్టం ప్రకారం జీవీ ఎంసీ నిధుల నుంచే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలోయూనియన్ జనరల్ సెక్రటరీ గమ్మడి నరసింగరావు పాల్గొన్నారు.

12న ఎన్‌పీఏ ఖాతాల సెటిల్‌మెంట్ దినోత్సవం

మహారాణిపేట, జూన్ 8: బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్‌పీఏ ఖాతాలు సెటిల్ చేయటానికి ఈ నెల 12 వ తేదీన ప్రత్యేక కార్య క్రమం నిర్వహిస్తున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొంది. ఆరోజు ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద ఎన్‌పీఏ రుణ ఖాతాలను సెటిల్ మెంట్ చేస్తామన్నారు. సరైన కారణాలతో రుణాలను సకాలంలో తిరిగి చెల్లించలేని వారు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసీపీ కార్యాలయ సిబ్బందికి నెల జీతం చెల్లింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విశాఖపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ఎండాడలోని వైసీపీ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి రెండు నెలలుగా జీతాలు లేవంటూ 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురితమైన కథనానికి ఆ పార్టీ నాయకులు స్పందించారు. ఈ మేరకు గాజువాక నుంచి దామా సుబ్బారావు రూ.70 వేల నగదు పంపారు. ఒక నెల జీతంగా దీనిని తీసుకోవాలని, మిగిలిన మొత్తాన్ని తర్వాత చెలిస్తామన్నారు. వైసీపీ కార్యాలయ మేనేజర్‌కు మాత్రం మూడు నెలలుగా జీతం లేదు. ఈ మొత్తం అమరావతి నుంచి రావాల్సి ఉంది. పత్రికలో వస్తే తప్ప సమస్యను పట్టించుకోరా? అని ఆ పార్టీ నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. జిల్లాకు బాధ్యత వహిస్తున్న నాయకులకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదని, 'ఆంధ్రజ్యోతి"లో వార్త వచ్చిన వెంటనే స్పందించారని పలువురు కార్యకర్తలు తెలిపారు.

12న జిల్లా స్థాయి హాకీ జట్టు ఎంపికలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూన్ 8: సీనియర్ పురుషుల హాకీ జిల్లాస్థాయి జట్టు ఎంపికలు ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్టు జిల్లా హాకీ సంఘం కార్యదర్శి కేవీ ఆంజనేయరావు తెలిపారు. సాలిగ్రాపురం హాకీ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3.00 గంటలకు నుంచి జరిగే ఈ ఎంపికలలో పాల్గొనేవారు జనవరి ఒకటి 1995న లేదా ఆ తర్వాత పుట్టినవారై ఉండాలని స్పష్టం చేశారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆ రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు వయస్సు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుంచి ధర్మవరంలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్:98851 99535లో సంప్రదించాలన్నారు.

టీడీపీ విజయోత్సవ ర్యాలీలో వివాదం

- వైసీపీ కార్యకర్త ఫిర్యాదుపై ముగ్గురికి 41 నోటీసు

సీతంపేట, జూన్ 8: కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు గెలుపును పురస్కరించుకుని అక్కయ్యపాలెం లలితానగర్ తొండాం వినాయకుని ఆలయం సమీపంలో శుక్రవారం రాత్రి టీడీపీ నాయకుడు ముక్కా కిషోర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చుతూ పలు సంస్కృతిక కార్యక్రమాలతో ముందు కు సాగుతుండగా వీధిలోని వైసీపీ కార్యకర్త సునీల్‌కుమార్, అతని భార్య ముత్తి సంధ్య తమ ఇంటి వద్ద కొంతమంది గేట్లను, కారుపై కాళ్లతో తన్నినట్టు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ విజయ్‌కుమార్ సిబ్బందితో వెళ్లి ముక్కా హరిసాయి కృష్ణ, ముక్కా జానకీ అప్పలసన్యాసినాయుడు, దిండి పవన్‌లను అదు పులో తీసుకున్నారు. వెంటనే కేసు నమోదు చేశారు. అయితే పోలీసు లు అదుపులో తీసుకున్నవారు తామేమీ దాడి చేయలేదని, సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా డ్రామా కంపెనీకి చెందిన కళాకారులు అట్టలతో చేసిన కత్తులతో వెళ్తున్నారని వేడుకున్నారు. అయినా, పోలీసులు ఆ ముగ్గురినీ శుక్రవారం రాత్రంతా స్టేషన్‌లో ఉంచారు. దీంతో శనివారం ఉదయం టీడీపీ నా యకులు గండి బాబ్జీ,ఎండీ నజీర్ నాయకులు, కార్యకర్తలు స్టేషన్‌కి వెళ్లి సీఐ విజయ్‌కుమార్‌ను ప్రశ్నించారు. దీంతో అదుపులో తీసుకున్న ముగ్గురికీ 41 నోటీసు ఇచ్చి పంపివేశారు.ఈ ఘటనపై పోలీసులు అదుపులో తీసుకున్నవారు మాట్లాడుతూ తమనుఅన్యాయంగా స్టేషన్ తీసుకువచ్చి తొలుత పెద్దపెద్ద సెక్షన్‌లతో కేసు నమోదు చేశారని, అయితే, పార్టీ నాయకులువచ్చిప్రశ్నించడంతో విడిచిపెట్టారనిఆవేదన వ్యక్తం చేశారు.

గండిబాబ్జీ చొరవతో విడిచిపెట్టిన పోలీసులు

లలితానగర్‌లో శుక్రవారం రాత్రి ఊరేగింపు సమయంలో తలెత్తిన గొడవలో టీడీపీ 26వ వార్డు నాయకుడు ముక్కా కిషోర్, మరికొందరిపై పోలీసులు అతిగా వ్యవహరించడంపై సీపీ రవిశంకర్ అయ్యనార్‌కు గండి బాబ్జీ ఫిర్యాదుచేశారు. శనివారం ఉదయం సీపీని బాబ్జీ స్వయంగా కలిసి నాలుగోపట్టణ పోలీసుల తీరును తప్పుబట్టారు. బెయిల్‌బుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినా స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినట్టు వివరించారు. ఈ నేపథ్యంలో సీపీ జోక్యంచేసుకుని ఆదేశంతో అరెస్టుచేసిన వారికి బెయిల్ ఇచ్చి విడుదలచేశారు.

క్రికెట్ స్టేడియంపైనా వైసీపీ పెద్దల కన్ను?

... 5వ పేజీ తరువాయి

ప్రపంచస్థాయి స్టేడియం 300 ఎకరాల్లో నిర్మిస్తామని ప్రకటించారు. దీనికి భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపాన స్థలం ఎంపిక చేసినట్టుగా ప్రచారం చేశారు. వారు అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే భోగాపురం సమీపాన కొత్త స్టేడియం నిర్మించి, పీఎం పాలెం స్టేడియం భూమిని వెనక్కి తీసుకోవాలనేది ఆలోచనగా తెలిసింది.

కొన్నాళ్ల క్రితమే లీజు కాలం పొడిగింపు

పీఎం పాలెం క్రికెట్ స్టేడియం గురించి కార్యవర్గంలో పనిచేసిన వారిని సంప్రదించగా అది ప్రభుత్వ భూమేనని, తొలుత 30 ఏళ్ల లీజుకు వీడీసీఏకు ఇచ్చారని, ఆ గడువు ముగిసిపోవడంతో మళ్లీ దానిని ఇంకో 30 ఏళ్లకు పొడిగించారని తెలిపారు. భోగాపురం సమీపాన కొత్త స్టేడియం నిర్మిస్తే...ఇక ఇక్కడ స్టేడియం ఎందుకనే వంకతో లీజును రద్దు చేసి భూమిని వెనక్కి తీసుకునే అవకాశం లేకపోలేదని అనుమానం వ్యక్తంచేశారు. క్రికెట్ అభిమానులకు అన్యాయం జరగకుండా జనం ఆ పార్టీని ఓడించి మంచి పని చేశారని మరొకరు వ్యాఖ్యానించారు.

కుర్చీలు వదలని వైసీపీ నేతలు

... 5వ పేజీ తరువాయి

స్థానిక నాయకులకే ఆమె తెలియదనేది క్షేత్రస్థాయిలో వినిపించే మాట. ట్విట్టర్ (ఎక్స్) వేదికగా జగన్‌ను పొగడడం, పార్టీ పెద్దలు వచ్చినప్పుడు విమానాశ్రయానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు ఇవ్వడమే ఆమె చేసిన సేవ అని చెబుతున్నారు. ఇంకా రాజీనామా చేయలేదు.

ఇకపోతే కార్పొరేషన్లు, వివిధ విశ్వవిద్యాలయాలలో డైరెక్టర్లుగా, వివిధ దేవస్థానాలకు ట్రస్టు బోర్డు సభ్యులుగా పలువురు పదవులు తీసుకున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇలాంటి పదవులు పొందిన వారి సంఖ్య వంద వరకూ ఉంటుంది. వారంతా వైసీపీ ఓడిపోయిన వెంటనే రాజీనామా చేయాలి. కానీ ఇంకా పదవులు పట్టుకుని వేలాడుతున్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం

... 5వ పేజీ తరువాయి

వీలుగా అన్ని రూట్లలోను బస్సులు ఉండాలని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఇప్పటికే అన్ని రీజియన్‌లకు ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటివరకూ ఆదాయానికి అనుగుణంగా ఆక్యుపెన్సీ అధికంగా ఉన్న రూట్లలో ఎక్కువ బస్సులు,తక్కువగా ఉన్న రూట్లలో తక్కువ బస్సులు నడిపేవారు. కానీ ఇప్పుడుమహిళా ప్రయాణికుల కేంద్రంగా రూట్లలో డిమాండ్ మేరకు బస్సులు కేటాయిస్తూ షెడ్యూలింగ్ చేయాల్సి అవసరం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

కొంపముంచిన బెట్టింగ్

... 5వ పేజీ తరువాయి

వారికి కన్నీళ్లే మిగిలాయి.

చేతులు మారిన కోట్లాది రూపాయలు

ఉమ్మడి విశాఖ జిల్లాతోపాటు ఉత్తరాంధ్రలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి రూ.కోట్లు బెట్టింగ్ సాగింది. ఈ మూడు జిల్లాల్లో సుమారు వెయ్యి నుంచి రెండు వేల కోట్లు బెట్టింగ్ జరిగి ఉంటుందని చెబుతున్నారు. కొన్నిచోట్ల వాహనాలు, భూములను కూడా పందాల్లో పెట్టారు. ముఖ్యంగా కీలక నాయకులు విజయాలపై పెద్ద మొత్తంలో పందాలు కాశారు. శ్రీకాకుళం, పలాస, నరసన్న పేట, పాతపట్నం, ఎచ్చెర్ల, చీపురుపల్లి, గజపతినగరం అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు విజయనగరం ఎంపీ సీటుపై వైసీపీ కార్యకర్తలు ఎక్కువగా పందాలు కాశారు. చీపురు పల్లిలో బొత్సపై రెండు, మూడు రెట్లు అదనంగా ఇచ్చి పందాలు కాసిన వారంతా మునిగిపోయారు. ఆ షాక్ నుంచి ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారు. అలాగే నగర పరిధిలో ఓ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థికి లభించే ఓట్లపై పందాలు సాగాయి. అలాగే నగరంలో 'నార్త్', 'వెస్ట్', అనకాపల్లి జిల్లాలో మాడుగుల నియోజక వర్గాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుస్తారని ఆ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు భారీగా పందాలు కాశారు. కానీ మూడు చోట్ల ఓడిపోవడంతో లక్షలు పోగొట్టుకున్నారు. పందాలు కాసిన వారంతా పార్టీ ఓటమి కంటే తమ డబ్బు పోయి నందుకే ఎక్కువ బాధపడుతున్నారు.

విద్యా కానుకల పంపిణీపై సందిగ్ధం

... 5వ పేజీ తరువాయి

వాయిదా పడింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత దీనిపై నిర్ణయం తీసుకుంటుందని ఉన్నతాధికారుల నుంచి సంకేతాలు వచ్చాయి. ఇందుకు సంబంధించి శనివారం నిర్వహించిన వెబెక్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీచేశారు. విశాఖ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 77,500మంది వరకు చదువుకుంటున్నారు. వారి కోసం విద్యా కానుకలు కొద్దిరోజులుగా జిల్లాలో మండల రిసోర్స్ కేంద్రాలకు చేరుతున్నాయి. ఇప్పటివరకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు రాగా పాఠ్యపుస్తకాలు గాజువాకలో గల గోదాముకు వచ్చాయి. ఈ ఏడాది ఎన్నికలు జరిగినందున బ్యాగులు, నోట్ పుస్తకాలపై ముఖ్యమంత్రి ఫొటో లేకుండా చూడాలని విద్యాశాఖను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ నేపథ్యంలో కానుకల కొనుగోలు సమయంలో అధికారులు జాగ్రత్తపడ్డారు. కాగా బూట్లు, బెల్టులు, నిఘంటువులు రావలసి ఉంది. వీటి పంపిణీపై ప్రభుత్వం నుంచి తుది ఆదేశాలు రావలసి ఉందని అధికారులు చెబుతున్నారు.


రూట్ క్లియర్

... 5వ పేజీ తరువాయి

తొలగిస్తామని చెప్పి వారిని పోలీసులు అక్కడి నుంచి పంపించేశారు. ఈ నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం ఉదయం నేరుగా నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్‌కు ఫోన్ చేసి, ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని టైకూన్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన బ్లాక్సను తక్షణం తొలగించాలని కోరారు. రాత్రి వేళ ట్రాఫిక్ తగ్గినప్పుడు వాటిని తొలగిస్తామని సీపీ హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం రాత్రి పది గంటల సమయంలో ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ క్రేన్‌తో రోడ్డు బ్లాక్సను తొలగించారు. ఈ నిర్ణయంపై వాహనచోదకులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఏయూ వీసీ ప్రసాదరెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ డిమాండ్



మాట్లాడుతున్న రాజు గౌడ్, తదితరులు

పెదవాల్తేరు (విశాఖ పట్నం), జూన్ 8: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి పీవీజీడీ ప్రసాదరెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పెదవాల్తేరులోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏయూ వీసీ ఈ ఐదేళ్లు వైసీపీ ప్రతినిధిగా పని చేశారని, అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వీసీ అక్రమాలపై తక్షణం ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో వీసీ ప్రసాదరెడ్డి 19 కోర్సులను ఎత్తివేసి విద్యార్థులను చదువుకు దూరం చేశారన్నారు. బోధన, బోధనేతర సిబ్బందిని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ, ప్రశ్నించిన వారిపై కేసు లు పెట్టించారని ఆరోపించారు. అస్మదీయులకు అర్హత లేకపోయినా అడ్డగోలుగా పోస్టులు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం క్యాంపస్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరు ద్ధరించాలని కోరారు. ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వ వైభవం రావాలని ఆకాంక్షిం చారు. ఈ సమావేశంలో బీసీ ప్రజా సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు, విద్యార్థి నాయకుడు సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

డాబాగార్డెన్స్, జూన్ 8: డాబాగార్డెన్స్ శ్రీ శివరామకృష్ణ దేవస్థానంలోని ఉపాలయంగా ఉన్న అయ్యప్పస్వామి ఆలయ 13వ వార్షికోత్సవం శనివారం ఘ నంగా నిర్వహించారు. గ్రంధి రాజేష్ రామా దంపతుల ఆధ్వర్యంలో అర్చకుడు జి.భార్గవశర్మ స్వామివారికి నదీ జలాలు, సుగంధ ద్రవ్యాలు, పంచామృత అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఈవో జీవీ రమాబాయి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గురుస్వామి డీవీఎన్ మూర్తి, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, నాగచంద్రరావు శారద, రమణారెడ్డి, ఎన్.సోమరాజు, ఆలయ సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

డ్యాన్సర్స్ హబ్ వేడుకలు

మురళీనగర్, జూన్ 8 ; మురళీనగర్‌లోని డ్యాన్సర్స్ హబ్ ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డీ 16 ఛాంపియన్‌షిప్ టైటిల్ విన్నర్ షాహిద్, ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన మిస్ ఆంధ్రా పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన తన్వి రిషిక ప్రదర్శనలిచ్చారు. డ్యాన్సర్స్ హబ్ నిర్వాహకులు సతీష్ అధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైశాఖీ స్పోర్ట్సు పార్కు అధ్యక్షుడు సనపల.వరప్రసాద్ పాల్గొన్నారు.

AJC CLASSIFIEDS

ASTROLOGY

★ శ్రీ సాయిదుర్గ జ్యోతిష్యాలయం. 8 సంIIలుగా స్థిరంగా ఉన్నారు. స్త్రీ / పు ప్రేమ పెళ్ళి, వ్యాపారం, గ్రహదోష, వశీకరణ, ఎటువంటి సమస్యలకైనా 21 రోజులలో పరిష్కారం. SR మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. సంప్రII 7702201190 AJV_183392

EDUCATION

DISTANCE EDUCATION

★ Degree, MBA, B.Tech., Diploma admissions available with pass guarantee. Failed students also can apply. Ph: 7997296796 AJV_183391

FOR SALE

★ ఎండాడ మెయిన్‌రోడ్‌లో 2400 sft. తో రన్నింగ్‌లో ఉన్న అన్ని సదుపాయాలు కలిగిన రెస్టారెంట్ అమ్మకానికి కలదు. సంప్రII 9493627459 AJV_183377

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

FLATS FOR SALE

★ పెందుర్తి, ప్రశాంతినగర్‌లో 3 BHK, 1390 sft., 2 BHK, 1110 sft., BRTS రోడ్డుకు అర కి.మీ. దూరంలో Flats అమ్మకమునకు కలవు. (Ready to Occupy) సంప్ర: 9885708968, 8886078968 AJV_183376

PLOTS FOR SALE

★ పెందుర్తి, సుజాతనగర్ హైవే దగ్గర 30/40 ft. తారు రోడ్డుతో గజం @ 8500/- & ఎల్.కోట, బొద్దాం దగ్గర 30 ft. రోడ్, ల్యాండ్ కన్వర్షన్, మామిడి, నిమ్మ, కొబ్బరి మొక్కలతో గజం 4500/-. సంప్రII 9885957795 AJV_183383

★ VUDA Plot - 179 sq.yds. S/F 33 ft. Road, Simhapuri Layout, BRTS 200 ft. Road 1/2 km Simhachalam to Vepagunta Road. Cont.: 8309494629, 9885180930 AJV_183371

★ గాజువాకకి 13 km లో ఎర్రచందనం మొక్కలతో ఫార్మ్ ల్యాండ్ కలదు. ఓపెనింగ్ ఆఫర్ - రిజిస్ట్రేషన్ ఫ్రీ. 111 గజాలు ఆపైన ప్లాట్స్ కలవు. సంప్ర: 9703900583 AJV_183381

★ శారదాపీఠం వెనుక 3 BHK (Flat) ఫ్లాట్స్ 63L + అచ్యుతాపురం బ్రాండిక్స్ దగ్గర 2 BHK 35L. లోను కలదు. సంప్రII 8297135127 AJV_192848

★ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువలో 100 గజాల వుడా స్థలం కేవలం 10 లక్షల రూII మాత్రమే. లోను కూడా కలదు. సంప్రII 9985926894, 8639700902 AJV_192849

JOBS

★ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ఫోన్: 9246234599. AJV_183372

AYURVEDA

★ ధన్వంతరి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుండి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచుల పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుండి 40 నిమిషాల వరకు పెంచుకోండి. తక్షణమే కాల్ చేయండి 7411665060 AJH-002397

For Advertisement Contact :
9963231176, 9966165093

నేడు మరిడమ్మ తల్లి పండగ

సింహాచలం, జూన్ 8 : అడివివరంతో పాటు ఏడు గ్రామాల సరిహద్దు దేవత, సింహాద్రినాథుని సహోదరి మరిడమ్మ తల్లి పండగ ఆదివారం జరగనుంది. ఈమేరకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. పండగను రెండేళ్లకు ఒకసారి చేయడం ఆనవాయితీ. ఈమేరకు కమిటీ సభ్యులు ఆలయాన్ని పలు పరిమళభరిత పుష్పాలతో, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

అనంతవరంలో...

పద్మనాభం (రూరల్) : మండలంలోని అనంతవరం గ్రామంలో ఆదివారం మరిడిమాంబ అమ్మవారి పండగ జరగనుంది. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలు కల్పిస్తామన్నారు.

కుంతీమాధవస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘువర్మ

పద్మనాభం, జూన్ 8 : పద్మనాభంలోని అనంత పద్మనాభుని క్షేత్రంలో కుంతీమాధవస్వామిని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి, లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు శేష వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి. గోపీబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.దామోదరరావు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పీవీ రమణ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కార్యదర్శి మరగడ అప్పారావు కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యురాలు కె. లక్ష్మి, ఎర్నాయుడు దంపతులు పాల్గొన్నారు.

జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ పదవికి అప్పారావు రాజీనామా

ఆనందపురం, జూన్ 8 : మండలంలోని నేలతేరు గ్రామానికి చెందిన జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ పాండ్రంకి అప్పారావు శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు రైతుల కోసం ఎంతో శ్రమించానని, ప్రభుత్వం మారడంతో రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు.

డ్రైనేజీలు లేక రోడ్లపైకి వాడుక నీరు

తగరపువలస, జూన్ 8 : జీవీఎంసీ రెండవ వార్డులోని రామన్నపేట, సబ్బివానిపేట గ్రామాల్లో వీధి కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల కాలువలు ఉన్నా.. చిన్నవి కావడంతో వర్షం వస్తే.. ఆ నీరంతా రోడ్లపైకి వచ్చి చేరుతోంది. కొన్నిచోట్ల కాలువలు పూడికపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారి ఆ నీరు కూడా రోడ్లపై అడుగు మేర ప్రవహిస్తోంది.అలాగే అపార్టుమెంట్లకు చెందిన వాడుక నీరు కూడా బయటకు వెళ్లే మార్గం లేక సర్వీసు రోడ్డులోకి వస్తోంది. దీంతో పాదచారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

యువత చేతిలోనే దేశ భవిత



వెంకోజీపాలెం, జూన్ 8 : దేశ భవిత యువత చేతిలోనే ఉందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. నగరానికి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు ఇటీవల మధ్యప్రదేశ్‌లోని పర్చమర హిల్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన నేషనల్ అడ్వంచర్ ప్రోగ్రాంలో పాల్గొని విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. శనివారం నగరానికి వచ్చిన వారికి కేఆర్ఎం కాలనీలోని జరిగిన కార్యక్రమంలో సీతారాం ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ దేశంలో చక్కని క్రమశిక్షణతో పాటు ప్రతిభా పాటవాలు కలిగిన సంస్థ అని, నగరానికి చెందిన విద్యార్థులు అక్కడ శిక్షణ పొందడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో దాసరి వేణు గోపాల్, మారుతి, హరీష్‌కుమార్, సీఆర్‌పీఎఫ్ విశాఖ నగర కార్యదర్శి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **సత్యభామ :** సంగం, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), శ్రీహరిపురం (ఎస్.వి.సి.లిఖిత)
- **లవ్ మౌళి :** శారద, లక్ష్మీ (గాజువాక)
- **గోల్డ్ నెం.1 :** శ్రీకాంతి
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** శరత్, లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, సౌజన్య (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)
- **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)
- **లవ్‌మీ :** గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 28,టమాటా 48, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 28, పచ్చిమిర్చి 54, కాకరకాయలు 40, బీరకాయలు 40, ఆనపకాయలు 24, కాలీఫ్లవర్ 42, క్యాబేజ్ 25, క్యారేట్ 25, దొండకాయలు 22, బంగాళా దుంపలు 28, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 58, అల్లం (పాతది) 156, బరబటి 40, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 110, పొటల్స్ 38, కీరదోస 26, కాప్సికమ్ 72, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	460
విజయనగరం	464
శ్రీకాకుళం	464

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	125
ఫారం ధర	--	145
విత్ స్కిన్	--	260
స్కిన్‌లెస్	--	270

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, జూన్ 8 : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు శనివారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేసవి సెలవులు ముగియనుండడంతో రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు ఒడిశా, తెలంగాణ నుంచి వందలాది మంది వచ్చారు. దీంతో వేకువజాము నుండే కొండదిగువ దేవస్థానం బస్టాండ్‌లోనూ, భైరవస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలోనూ భక్తుల రద్దీ కనిపించింది. తొలుత కొండదిగువ వరాహ పుష్కరిణిలో పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు భైరవస్వామిని దర్శించుకుని అమృత కలశాల మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడి నుంచి మెట్ల మార్గంలో సింహగిరికి చేరుకుని, స్వామివారిని దర్శించుకున్నారు.



భక్తులతో కిటకిటలాడుతున్న క్యూలైన్లు

ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ ఇక్కట్లు

సింహగిరి ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు నిత్యకృత్యమయ్యాయి. నూతనంగా నిర్మించిన బీఆర్‌టీఎస్ రోడ్డు వల్ల అనకాపల్లి, పెందుర్తి వైపు నుంచి ఇటు గోపాలపట్నం, మర్రిపాలెం ప్రాంతాల నుంచి నగరంలోకి రాకపోకలు చేసే వాహనాల వల్ల ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. శనివారం అప్పన్న దర్శనానికి భక్తులు అధికంగా తరలిరావడంతో ఘాట్ రోడ్డులోనూ,సింహాచలం ప్రధాన మార్గంలోనూ పలుమార్లు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒకదశలో ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ పోలీసులకు కష్టసాధ్యమైంది. కాగా సింహగిరిపై ప్రసాద్ పథకం కింద అభివృద్ధి పనులు జరుగుతుండడంతో పార్కింగ్‌కు సరైన స్థలాలు లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యకు కారణంగా తెలుస్తోంది. అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పార్కింగ్ సమస్యకు పరిష్కారం చూపాలని భక్తులు కోరుతున్నారు.

వైభవంగా నిత్య కల్యాణం

వరాహలక్ష్మీనృసింహస్వామికి శనివారం ఆర్జిత నిత్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు జరిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ చేసి మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ క్రతువు జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.



గంటాకు అభినందనలు తెలుపుతున్న బీజేపీ భీమిలి మండల నాయకులు

గంటాకు అభినందనల వెల్లువ

భీమునిపట్నం, జూన్ 8 : భీమిలి నియోజకవర్గం కూటమి విజేత గంటా శ్రీనివాసరావును పలువురు అభినందించారు.సౌత్ ఈస్ట్ ఇండియా రీజియన్ వైఎంసీఏ చైర్మన్ డా. రోనాల్డ్ విలియమ్స్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డా. బెట్సీ విలియమ్స్, మాజీ ప్రెసిడెంట్ డా. జి.మాత్యూ పీటర్, వైఎంసీఏ విశాఖ అడ్వకేట్ కేఎస్ఎం సుధాకర్, జి. నిమ్మీ ఎస్. స్వరూప్ తదితరులు శనివారం గంటా నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు చెప్పారు. అలాగే భీమిలి నియోజకవర్గం బీజేపీ కన్వీనరు కంటుభుక్త రామానాయుడు, షిప్పింగ్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ చక్రవర్తి, జిల్లా మత్స్యకార సెల్ కన్వీనరు వాసుపల్లి శ్రీహరి, జీవీఎంసీ 4వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఊళ్ల కొండబాబు, తదితరులు కూడా గంటాను ఆయన నివాసంలో కలిసి అభినందించారు.

కొమ్మాది : మీసేవా ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. శనివారం జిల్లా మీసేవా ఆపరేటర్లు ఎంవీపీ కాలనీలో గంటాను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి నాగు, డీవీ శ్రీనివాస్, భీమేష్, సాయిరాం, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాబస్‌స్టేషన్ : ఎమ్మెల్యేలుగా ఎన్నికైన గంటా శ్రీనివాసరావు (భీమిలి), వంశీకృష్ణ శ్రీనివాస్ (విశాఖ దక్షిణ)ను పీటీడీ ఎన్ఎంయూఏ మద్దిలపాలెం డిపో శాఖ కార్యవర్గం సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయా క్యాంప్ కార్యాలయాల్లో అభినందించి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మోహన్, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

బైక్‌లు ఢీకొని ఒకరి మృతి

ఆరిలోవ, జూన్ 8 : దారపాలెం బీఆర్‌టీఎస్ రోడ్డులో శనివారం ఉదయం రెండు బైక్‌లు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మారికవలసకు చెందిన పొట్నూరు కిశోర్ (42) కారం వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తుంటాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు. వ్యాపారం రీత్యా శనివారం బాకీల వసూలు కోసం ఇంటి నుంచి బైక్‌పై ఆరిలోవ వస్తుండగా దారపాలెం బీఆర్‌టీఎస్ రోడ్డులో సింహాచలం నుంచి బైక్‌పై ఎదురుగా వస్తున్న తేజ అనే యువకుడు ఢీకొన్నాడు. దీంతో కిశోర్‌కు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందగా, తేజకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో మృతి చెందిన కిశోర్

ఉరి వేసుకుని పెయింటర్ ఆత్మహత్య

పెందుర్తి, జూన్ 8: ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెందుర్తిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో నివాసం ఉంటున్న కోల రాజు (40) స్థానికంగా పెయింట్ పనులు చేస్తుంటాడు. శనివారం పనికి వెళ్లేందుకు బయటకు వచ్చి మళ్లీ ఇంటికి వెళ్లిపోయాడు. ఆయన భార్య శ్యామల సింహాచలం వద్ద గల ఓ దుకాణంలో కొబ్బరికాయలు విక్రయిస్తుంటుంది. ఈ క్రమంలో ఆమె భర్తకు ఫోన్ చేస్తే ఎంతసేపటికీ తీయకపోవడంతో ఈ విషయాన్ని తమ ఇంటి సమీపంలో ఉంటున్న వాళ్లకు తెలిపింది. దీంతో వారు శ్యామల ఇంటికి వెళ్లి చూడగా రాజు ఉరి వేసుకుని కనిపించాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. రాజు ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని సీఐ ఎల్. రామకృష్ణ తెలిపారు. మృతుని తల్లి నూకాలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూటమి గెలుపుతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

విజయోత్సవంలో టీడీపీ నాయకులు

భీమునిపట్నం, జూన్ 8 : కూటమి గెలుపుతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. శనివారం పట్టణంలోని బోయవీధిలో జాలర్లు కూటమి విజయోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు భయాందోళనలతో బతికారని, వారు ఏమి కోల్పోయారో ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయకుండానే వాడవాడలా ప్రజలు విజయోత్సవాలు చేసుకుంటున్నారని చెప్పారు. కూటమి పాలనలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొక్కిరి నూకరాజు,కాసరపు నాగరాజు, కొక్కిరి అప్పన్న, అసరవిల్లి అనిల్, తెడ్డు సింహాద్రి, వాడమొదలు తవుడయ్య, చింతపల్లి శ్రీను, కాసరపు దానయ్య, తెడ్డు అకిల్, జనసేన నాయకులు కొక్కిరి కిషోర్, కొక్కిరి వీర్రాజు పాల్గొన్నారు.



భీమిలిలో జరిగిన వేడుకల్లో మత్స్యకారులు

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డు మధురవాడలో టీడీపీ సీనియర్ నాయకుడు నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో కూటమి విజయోత్సవం నిర్వహించారు. ముందుగా పీహెచ్‌సీ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం నగరంపాలెం రోడ్డులో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరావు, శివాజీ, అచ్యుతరావు, చిరంజీవి, బాలాజీ, నరసింహనాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

వెంకోజీపాలెం, జూన్ 8 : కొత్త వెంకోజీపాలెంలోని రామాలయంలో వేంచేసి ఉన్న వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ముందుగా స్వామివారికి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో 108 కలశాలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సంఘం అధ్యక్షుడు పీల రమణ, రామారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి రాకేశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి'

విశాఖపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి రాకేశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. దొండపర్తిలోని సింకా గ్రాండ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అంబటి కృష్ణ మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డి విధానాలు హద్దులు దాటిపోతున్నాయని, అందువల్ల ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ముఖ్య నాయకులు మాణిక్యం ఠాకూర్, ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డిని దూషిస్తూ రాకేశ్‌రెడ్డి మాట్లాడే తీరే బాగోలేదన్నారు. ఉత్తరాంధ్ర ఇన్‌చార్జిగా రాకేశ్‌రెడ్డి ఇక్కడి కేడర్‌ను రకరకాలుగా హింసించారని, డీసీసీ ప్రెసిడెంట్‌లను గుప్పిట్లో పెట్టుకుని ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరించారన్నారు.

పత్రికా రంగంలో రామోజీరావు పాత్ర ఎనలేనిది

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జూన్ 8 : పత్రికా రంగంలో రామోజీరావు పాత్ర ఎనలేనిదని మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం కూటమి విజేత గంటా శ్రీనివాసరావు అన్నారు.శనివారం ఎంవీపీ కాలనీలో వున్న ఆయన నివాసంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామోజీరావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. సామాన్యుడికి అర్థమయ్యే వాడుక భాషలో వార్తలు అందించి, ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కార్పొరేటర్ నరసింహం, చిక్కాల విజయ్‌బాబు, కొయ్య ప్రసాద్‌రెడ్డి, మొల్లి లక్ష్మణరావు, త్రినాథకుమార్, రమణ, నగేష్‌కుమార్ పాల్గొన్నారు.

తగరపువలస : చిట్టివలసలో స్థానిక టీడీపీ నాయకులు రామోజీరావు మృతి పట్ల నివాళి అర్పించారు. టీడీపీ విశాఖ పార్లమెంట్ కార్యదర్శి పిట్ట సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బి. ప్రకాష్, ఎ. రవికుమార్, కె. ఆనంద్, పి. రామారావు, ఎం. కృష్ణ పాల్గొన్నారు.

ఆరిలోవ : పత్రికా రంగంలో అత్యుత్తమ విలువలు పాటించిన వ్యక్తి రామోజీరావు అని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు అన్నారు. 12వ వార్డు తోటగరువులోని పార్టీ కార్యాలయంలో పలువురు రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో 9, 10 11, 12, 13 వార్డుల నాయకులు బుడుమూరు గోవింద్, ఒమ్మి పోలారావు, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, యల్లమల్లి సురేష్. రాజారావు, మూది అప్పారావు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ : ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయం వద్ద పలువురు రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడె పట్టాభిరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోన్ 1 మీడియా కో-ఆర్డినేటర్ పోతనరెడ్డి, కార్పొరేటర్ మూర్తి యాదవ్, నాయకులు ఒమ్మి అప్పలరాజు, కాళ్ల శంకర్, బొట్ట రమణ, తెడ్డు రాజు, అక్కరబోయిన రాంబాబు, బుడుమూరి గోవింద్, ఒమ్మి పోలారావు పాల్గొన్నారు.



ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న గంటా శ్రీనివాసరావు, తదితరులు

సాగర్‌నగర్ : జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ హెచ్‌బీజీ టు పార్కులో రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆ వార్డు టీడీపీ అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన 8వ వార్డు అధ్య క్షుడు శేఖరి శ్రీనుబాబు, అక్కరబోయిన రాంబాబు, బి. దొరబాబు, కాటూరి వీర్రాజు, ఎస్. మంగాదేవి, ఒమ్మి బాబూరావు, బొడ్డు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు : పత్రికా రంగ దిగ్గజం రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు అని బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

మద్దిలపాలెం : శివాజీపాలెంలో జనసేన జిల్లా అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గం కూటమి విజేత వంశీకృష్ణ శ్రీనివాస్ రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయరంగంలో రామోజీరావు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్

జనసేన పార్టీలో పలువురి చేరిక

వెంకోజీపాలెం, జూన్ 8 : జీవీఎంసీ 15, 16 వార్డులకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం జనసేన పార్టీలో చేరారు. పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం శివాజీపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ 15వ వార్డు అధ్యక్షుడు పీల వెంకట పరదేశినాయుడు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

రాష్ట్రానికి మంచిరోజులొచ్చాయి : గణబాబు

సింహాచలం, జూన్ 8 : వరాహలక్ష్మీ నృసింహస్వామి కృపతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ విజేత పీజీవీఆర్ నాయుడు (గణబాబు) అన్నారు. శనివారం ఆయన కాలినడకన సింహాచలం చేరుకున్నారు. ఆలయ ఏఈఓ ఆనందకుమార్ ఆయనకు ఆహ్వానం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని బేడా మండపం ప్రదక్షిణ చేసిన గణబాబు గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి, శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, ఏఈఓ స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో విజయం తరువాత కాలినడకన అప్పన్నను దర్శించుకోవడం అలవాటని చెప్పారు.



కప్ప స్తంభం వద్ద గణబాబు

ఘనంగా వరల్డ్ ఓషన్ డే

విశాఖపట్నం, జూన్ 8 : తూర్పు నావికా దళం ఆధ్వర్యంలో శనివారం బీచ్ క్లీనింగ్, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. వరల్డ్ ఓషన్ డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తీరంలోని అన్ని బీచ్‌లలో ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలను నేవీ సిబ్బంది సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించారు. అనంతరం తీర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేవల్, డిఫెన్స్ సివిల్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌లోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద శృతి పేరంటాలు సంస్మరణార్థం శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా పీఠం గురుస్వామి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న పాండురంగ స్వామి వారి దేవస్థానం
దేవదాయ ధర్మదాయ శాఖ
పాండురంగపురం, ఆర్.కె. బీచ్ రోడ్, విశాఖపట్నం-530003

టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం సిటీ, ఆర్.కె.బీచ్ రోడ్డు, పాండురంగపురంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న పాండురంగస్వామి వారి దేవస్థానము యొక్క హక్కుభుక్తములో ఉన్న రుక్మిణీ సమేత పుష్పరంగ కళ్యాణ మండపమును అప్పగించిన తేదీ నుండి 2 సం॥ల కాలమునకు లీజుకు ఇచ్చుటకు తేది. 24-06-2024 మధ్యాహ్నం 3-00 గం॥లకు టెండరు కమ్ బహిరంగ వేలంపాట పై దేవస్థానం ప్రాంగణం నందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల వారి సమక్షములో జరుగును. ఆసక్తి గల పాటదారులు శ్రీ ప్రసన్న పాండురంగ స్వామి వారి దేవస్థానం, పాండురంగపురం, విశాఖపట్నం పేరిట రూ.1,00,000/-లు డి.డి.రూపంలో ప్రథమ ధరావత్తు చెల్లించి టెండరు కమ్ బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును. టెండరు ఫారం దేవస్థానం కార్యాలయము నందు రూ.200/-లు చెల్లించి తేది 18-06-2024 నుండి 22-06-2024 వరకు పొందవచ్చును. టెండరు-కమ్ బహిరంగ వేలం పాటలో పాల్గొన్నవారు తమ యొక్క అడ్రస్ ప్రూఫ్ కాపీ సమర్పించవలెను. మిగిలిన షరతులు పాట సమయములో తెలియపర్చబడును మరియు కార్యాలయ పనివేళల్లో తెలుసుకొనవచ్చును.

తేది : 08-06-2024 విశాఖపట్నం | మేనేజర్, సెల్ నెం.8019184001

శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం, దేవదాయ ధర్మదాయ శాఖ
సూర్యాబాగ్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. (దేవాలయం కోడ్ : 14017)

టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం సిటీ, మెయిన్‌రోడ్, సూర్యబాగ్‌లో వేంచేసియున్న శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం యొక్క హక్కుభుక్తములో గల ఈ దిగువ నుదహరించిన షాపును తేది.24-06-2024 ఉదయం 11.00 గం.లకు టెండరు కమ్ బహిరంగ వేలం పాటపై దేవస్థానం ప్రాంగణం నందు దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున జరుపబడును.

సంఖ్య	వివరములు	ప్రథమ ధరావత్తు	లీజు కాలపరిమితి
1	షాపు డోరు నెం.28-2-39	రూ.1,00,000/-	01-08-2024 నుండి 31-07-2027 వరకు

పాట ముఖ్య షరతులు : 1. టెండరు దాఖలు చేయువారు దేవస్థానం కార్యాలయములో రూ.200/-లు చెల్లించి దరఖాస్తు కొనుగోలు చేయవలెను. సదరు దరఖాస్తుపై షాపునకు నెలకు ఎంత అద్దె చెల్లించగలరో వ్రాయుచూ షాపు ధరావత్తు మొత్తమును శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం, సూర్యబాగ్, విశాఖపట్నం వారి పేరున డి.డి. తీసి టెండరుతో జతపరచి సీల్డు కవరుతో తేది 24-06-2024 ఉదయం 10.00 గం.ల లోపు టెండరు బాక్సులో వేయవలెను. 2. పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారు హెచ్చు మొత్తం అనగా 12 నెలలు అద్దె మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించి క్రమమైన రశీదు పొందవలెను. 3. టెండరు కమ్ బహిరంగ వేలంపాటలో పాల్గొనువారు తమ యొక్క అడ్రస్ ప్రూఫ్ కాపీ సమర్పించవలెను. మిగిలిన పాట షరతులు దేవస్థానం కార్యాలయం పనివేళలలో తెలుసుకోవచ్చును మరియు వేలంపాట సమయంలో తెలియపర్చబడును.

విశాఖపట్నం తేది:08-06-2024 | మేనేజరు, శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం సూర్యబాగ్, విశాఖపట్నం

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం, ఫోన్ : 0891-2788472

సీల్డ్ టెండర్లు మరియు వేలం

SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 15-02-2022 స రూ. 13,02,222/- (అక్షరములా పదమూడు లక్షల రెండు వేల రెండు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) తేది 31-01-2022 నాటికి దర్బిలా వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసినదిగా 1. శ్రీమతి మామిడి లక్ష్మి, W/o. మహేష్, 2. శ్రీ మామిడి మహేష్, S/o. (లేటు) మంగరాజు వారికి నోటీసులు ఇచ్చియున్నారు. మరియు SARFAESI చట్టంలోని 13(4) క్రింద తే 20-07-2022 దీన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం వారికి తనఖా పెట్టిన ఈ దిగువ నుదహరించిన స్థిరాస్తిని SARFAESI చట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ స్వాధీనం చేసుకున్నారు. మరియు "ఎక్కడ వున్నది అక్కడ, ఎలా వున్నది అలాగ" వేలం వేయుటకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం ఫోన్ నెం. 0891-2788472 వద్ద తేది 10-07-2024 ఉదయం 10-00 గంటలకు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఈ దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి నిర్ణయించినారు.

సీల్డు టెండర్లు ఓపెన్ చేయు తేది : 10-07-2024 బుధవారం ఉదయం 10-00 గంటలకు
సీల్డు టెండర్లు మరియు వేలం వేయు స్థలం : ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం

తనఖా ఆస్థి వివరములు	బకాయి మొత్తం 30-04-2024 తేది నాటికి	రిజర్వు ధర రూ.	బయానా రూ. (EMD 10%)
జి.వి.యం.సి., విశాఖపట్నం, టి.ఎస్. నెం. 461 పరిధిలో విశాఖపట్నం, చంగళరావుపేట, చట్టలవారి వీధిలోని వార్డు నెం. 7, బ్లాక్ నెం. 5, డోర్ నెం. 20-112-72గాగల గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్‌గాగల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు.	10,65,902/-	32,40,000/-	3,24,000/-

హద్దులు : తూర్పు : అయిసెట్టి కనకరత్నం గారి ఇల్లు, దక్షిణం : అయిసెట్టి కనకరత్నం గారి ఇల్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : షేక్ పెద మస్తాన్ గారి ఇల్లు, మొత్తం విస్తీర్ణం : 60 చ॥గజములు

నియమ నిబంధనలు :

1. వేలంలో పాల్గొనేందుకు కాగోరు బిడ్డర్లు తిరిగి చెల్లించబడే డిపాజిట్ (EMD)ను ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం పేరున చెల్లించబడేలా పే-ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. కృతార్థులైన బిడ్డర్ల విషయంలో సదరు డిపాజిట్ సర్దుబాటు చేయబడును. అధీకృత అధికారిచే వేలం అమ్మకం నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు పే-ఆర్డర్ / డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా బిడ్‌ను సీల్డ్ కవర్‌లో ఉంచి తేది 09-07-2024 సాయంత్రం 6-00 గంటలలోగా పైన తెలిపిన బ్రాంచి నందు దాఖలు చేయాలి.
2. బయానా కోసం పే-ఆర్డర్/ డి.డి. లేకుండా దాఖలు చేసిన బిడ్ ఖచ్చితంగా తిరస్కరించబడును.
3. ఎట్టి కారణాలు తెలియజేయకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను / ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా వేలం అమ్మకమును వాయిదా వేయుటకు / పోస్ట్‌పోన్ చేయుటకు, / రద్దు చేయుటకు అధీకృత అధికారికి హక్కు కలదు. బిడ్లు తిరస్కరించబడితే, ప్రైవేటు ఒప్పందం ద్వారా ఆస్తుల అమ్మకం కోసం ఏ టెండర్లదారులతోనైనా లేదా కాగోరు బిడ్డర్లతో నైనా లేదా ఇతర పార్టీలతోనైనా అధీకృత అధికారి సంప్రదింపులు జరిపి ఆస్తిని అమ్మకము చేయవచ్చును.
4. అత్యధిక బిడ్డరుకు ఆస్తిని విక్రయించబడును.
5. పైన పేర్కొన్న ఆస్తిని తెలియజేసిన రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడదు.
6. బిడ్/ ఆఫరు అధీకృత అధికారిచే అంగీకరించబడితే, బిడ్‌లో అత్యధిక అమ్మకం ధర ఆఫర్ చేసిన కృతార్థుడైన బిడ్డరు అమ్మకం ధరలో బిడ్ మొత్తం (బయానాతో సహా) లో 25% మొత్తమును వెంటనే అదే రోజున అధీకృత అధికారికి చెల్లించాలి. ఆ విధంగా చేయడంలో విఫలమైతే, బయానా మొత్తం తిరిగి చెల్లించబడదు. మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును.
7. కృతార్థుడైన బిడ్డరు అమ్మకం నిర్ధారించబడిన 15వ రోజులోగా లేదా అంతకంటే ముందుగా బిడ్ మొత్తంలో మిగిలిన 75% మొత్తమును పే-ఆర్డర్/డి.డి/ క్యాష్ రూపములో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నంలో చెల్లించవచ్చును. బిడ్ మొత్తంలోని మిగిలిన 75% మొత్తం నిర్ణీత గడువులోగా అనగా అమ్మకం నిర్ధారించబడిన తేది నుండి 15 రోజులలోగా చెల్లింపు జరపకపోతే డిపాజిట్ మొత్తం (బయానాతో సహా బిడ్ మొత్తంలో 25%) తిరిగి చెల్లించబడదు. మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును. మరియు డీఫాల్ట్ అయిన కొనుగోలుదారు తదుపరి విక్రయించబడే ఆస్తి లేదా అందులోని ఏ భాగం పైన నైనా అన్ని క్లెయిమ్‌లు కోల్పోతారు.
8. బ్యాంక్‌చే అమ్మకం నిర్ధారించబడిన మీదట మరియు చెల్లింపు నిబంధనలు పాటించినట్లయితే, అమ్మకం అధికారాలు వినియోగించుకునే అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ చట్టం 2002 క్రింద గల నియమాల ప్రకారం కొనుగోలుదారుని పేరున అమ్మకపు సర్టిఫికెట్ జారీ చేస్తారు.
9. ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవో అక్కడ ఆ విధంగానే మరియు ఉన్నవి ఉన్నట్లుగానే" స్థితిలో మరియు సెక్యూరిటైజేషన్ చట్టం 2002లో నిర్దేశించిన నిబంధనలకు లోబడి విక్రయించబడును.
10. ఆసక్తిగల పార్టీలు/ బిడ్డర్లు వేలం అమ్మకం కోసం ఉంచబడిన ఆస్తిని బ్రాంచి పనిచేయబడిన సమయంలో బ్రాంచి మేనేజర్ అనుమతితో తనిఖీ చేసుకోవచ్చును. వాటి కోసం వారు బ్రాంచి మేనేజర్ ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, మధురవాడ బ్రాంచి, విశాఖపట్నం వారిని సంప్రదించవచ్చును.
11. కృతార్థుడైన బిడ్డరు వర్తించు విధంగా / చెల్లించతగు కన్వేయన్స్, రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, పన్నులు, చట్టబద్ధమైన బకాయిలు మొ॥ చెల్లించబడు అన్ని చార్జీలను ప్రత్యేకంగా బిడ్డరు భరించవలెను.
12. బ్యాంక్ నిర్ధారణకు లోబడి అమ్మకం/ వేలం ఉంటుంది.
13. వేలం వేయబడిన ఆస్తికి సంబంధించి ఏదైనా చార్జ్, లీన్, తాకట్టు, రుణభారాలు, ఆస్తిపన్ను లేదా ప్రభుత్వానికి లేదా ఏ సంస్థకైనా ఏమైనా ఇతర బకాయిలు ఉంటే అధీకృత అధికారి బాధ్యత వహించరు.
14. వారి బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే, పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం నిర్వహిస్తూ పైన పేర్కొన్న రుణానకు సంబంధించిన రుణగ్రహీత / గ్యారంటారుకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
15. వేలం ప్రక్రియ ద్వారా ఆస్తుల అమ్మకం సంపూర్ణం కాకపోతే SARFAESI చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా బ్యాంక్ అమ్మకమునకు వర్తింపజేస్తుంది.
16. అధీకృత అధికారిచే తెలియజేయబడిన వివరాలు అతని పరిజ్ఞానం మేరకు మరియు రికార్డుల ప్రకారం ఉన్నాయి. ఏదైనా పొరపాటు, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా వదిలివేసిన దానికి సంబంధించి అతను బాధ్యత వహించడు.
17. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు అయిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా అన్ని బకాయిలు ఒకవేళ ఆస్తి అమ్మకమునకు నిర్ణయించిన తేదీలోగా ఏ సమయంలోనైనా పై పేరుగల రుణగ్రహీత / సహ రుణగ్రహీత / లీగల్ హెయిర్స్ తీర్చినట్లయితే అప్పుడు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తి విక్రయించబడదు. మరియు కాగోరు బిడ్డర్ల నుండి స్వీకరించబడే అన్ని బిడ్లు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ పక్షాన ఎటువంటి బాధ్యత / క్లెయిమ్ లేకుండా వారికి వాపసు ఇవ్వబడును.
18. ఆఫర్ ఫారంతో సహా కాగోరు బిడ్డరు ఆదాయ పన్ను శాఖచే జారీచేయబడిన PAN కార్డ్ కాపీ మరియు అతని / ఆమె గుర్తింపు రుజువు మరియు నివాస రుజువు అంటే ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్, ఎలక్షన్ కమిషన్ కార్డ్, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొ॥ వాటి కాపీ కూడా జతచేయాలి.

తేది : 08-06-2024. విశాఖపట్నం | అధీకృత అధికారి, మధురవాడ బ్రాంచి